# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 | Issue 2 | ఫిబ్రవరి 2025

ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచి యుండును. 1 యోహాను 3:24

# Abiding in the Word of God




*Abide More in God's Word*

# ప్రథమ పంక్తి



## ఆయన వాక్యంలో నిలిచి ఉందాం

1974లో, బాక్సర్- జార్జ్ ఫోర్ మాన్ గారు తాన రచించిన "గాడ్ ఇన్ మై కార్నర్" అనే పుస్తకంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని తెలియజేశారు. మహమ్మద్ అలీ తో పోటీకై ఆఫ్రికాకు బయలుదేరే ముందు ఆయన మిత్రుడొకరు అతనికి ఒక బైబిల్ని అందజేస్తూ, అది అతనికి అదృష్టాన్ని తీసుకురాగలదని అన్నారు. ఆ సమయంలో జార్జ్ కి కేవలం- యెహోవా నా కాపరి- అనే ఒకే ఒక వచనం మాత్రమే తెలుసు. ఆయన బైబిల్ ని ఒక కాపరి చేపుస్తకంగా చూస్తూ, దానిని తన వ్యక్తిగత సామాగ్రి పక్కన ఉంచుకుంటూ, అది తనకు మంచిని తీసుకువస్తుందని నమ్ముతూ ఉండేవారు. ఆ తర్వాత కాలంలో ఎదురైన అనేక గడ్డు పరిస్థితుల మధ్య ఆయన యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించటం, ఆ తర్వాత పాస్టర్గా మారటం జరిగింది.

నేటి దినాన, మనం కూడా బైబిల్ని మనతో పాటు తీసుకువెళ్తూ, మన ఇళ్ళలో, వాహనాలలో, విద్యా వ్యాపార కార్యాలయ ప్రదేశాలలలో ఉంచుకుంటూ అది మనకు మంచిని, లాభాన్ని సమకూరుస్తుందనో లేక మనల్ని సంరక్షిస్తుందనే ఆలోచనలో ఉన్నామా! అది మనకు కేవలం ఒక కాపరి చేపుస్తకంగానే ఉంటుందా లేక శత్రువుని ఎదుర్కొనే శక్తివంతమైన ఖడ్గంగా ఉంటున్నదా? ఎఫ్ఎంపిబి వారి సైద్ధాంతిక నియమావళిలలో "దేవుని వాక్యంలో నిలిచి ఉండటం" మొట్టమొదటిగా అంశంగా ఉంది. మనం దేవుని వాక్యాన్ని చదువుతూ, కంఠస్తం చేస్తూ, ఆ వాక్యాన్ని ప్రేమిస్తూ, దాన్ని ధ్యానిస్తూ, దాన్ని మన జీవితాల్లో అన్వయించుకుంటూ, ఆ వాక్యం చెప్పిన ప్రకారం నడుస్తూ ఉన్నప్పుడు మాత్రమే మనం ఆ వాక్యంలో నిలిచి ఉండగలం (1 యోహాను 3: 24)

తప్పుడు బోధనలు చుట్టుముట్టుకుని, గందరగోళానికి గురి చేస్తూ, అనేక ఆకర్షణలు- వికర్షణలు మనల్ని భయపెడుతూ ఉన్న నేటి తరుణంలో, దేవుని సత్యాన్ని కోరుకుంటూ, వాక్య ధ్యానానికై తగిన సమయాన్ని వెచ్చించలేనప్పుడు మనం మోసపోవడానికి ఎంతైనా ఆస్కారం ఉంది. అ కా 17: 10- 15 వచనాల్లోని బెరానీయుల వలె మనం కూడా శ్రద్ధతో లేఖనాల్ని పరిశోధిస్తూ వాటిని నేర్చుకోవాలి. ఆయన వాక్యంలో నిలిచి ఉన్నప్పుడు మాత్రమే మనం ఆయన నిజమైన శిష్యులం కాగలం, తద్వారా ఆత్మీయ పరిపక్వతను సాధిస్తూ పాపం నుండి తొలగిపోతూ ఫలభరితమైన జీవితాన్ని జీవించగలం. అన్ని కాలాలకు, అన్ని సమయాలకు, అన్ని పరిస్థితులకు తగిన ఏకైక గ్రంథం బైబిల్ మాత్రమే. దాన్ని మనం మన చేతుల్లోనూ హృదయంలోనూ ఉంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మన మాతృభాషలో దైవ వాక్యాన్ని అందించడం కోసం అనేకమంది తమ జీవితాలను త్యాగం చేశారని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మనం దేవుని వాక్యంలో ఎదగాలనీ, అందుకోసం మనం తప్పక లేఖనాలను చదువుతూ ధ్యానిస్తూ, అర్థం చేసుకుంటూ ఉండాలని దైవ వాక్యంలో చెప్పబడింది. హెబ్రీ 4: 12- "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" అని తెలియజేస్తుంది. దేవుని వాక్యం మనల్ని ఆదరిస్తుంది, నడిపిస్తుంది మన జీవితాలను మార్చి వేస్తుంది. గత సంవత్సరం, అంతకుముందటి సంవత్సరాల కంటే మరింత మిన్నగా, లోతుగా దైవ వాక్యాన్ని మనం ప్రేమించ గలుగునట్లు దేవుడు మనకు సహాయం చేయును గాక! ఆమెన్.

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

**దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది. 2 తిమోతి 3:16-17**

**సత్యం-మోసాల మధ్య జరిగే యుద్ధంలో ఉపయోగించడానికి బైబిల్ అనబడే ఆత్మీయ ఖడ్గాన్ని దేవుడు మనకు అనుగ్రహించాడు.**
**- బిల్లీగ్రహం**

**మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును. మత్తయి 4:4**

**దేవుని వాక్యం రాత్రులందు దీపంగానూ, పగటియందు వెలుగుగానూ , అన్ని సమయములయందు సంతోషమిచ్చేదిగానుఉంటుంది.**
**- చార్లెస్ హెచ్.స్పర్జన్**

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests feedbackfmpb@fmpb.org**


FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



భారతదేశంలో సువార్త చేరని ప్రదేశాలకు సువార్త అందించే పరిచర్యలో నా ప్రియ భాగస్వాములైన మీ అందరికీ శుభాలు. ఎఫ్ఎంపిబి వారి తొమ్మిది సైద్ధాంతిక నియమావళిలో, దేవుని వాక్యంలో నిలిచి ఉండటం మొట్టమొదటి నియమావళి. అదే ఈ 2025 ఫిబ్రవరి సంచిక యొక్క శీర్షిక గానూ ఉంది. పౌలు తిమోతికి వ్రాసిన 2 తిమోతి 2: 8, 9 వచనాలలో- "నా సువార్త ప్రకారము దావీదు సంతానంలో పుట్టి మృతులలో నుండి లేచిన యేసును జ్ఞాపకం చేసుకొనుము. నేను నేరస్థుడినై యున్నట్టు సువార్త విషయమై సంకెళ్లతో బంధింపబడి శ్రమ పడుచున్నాను. అయినను దేవుని వాక్యము బంధింపబడి యుండలేదు" అని అంటాడు. మనం దేవుని వాక్యానికి కేవలం విధేయులై ఉండటానికి మాత్రమే కాక, సువార్త నిమిత్తం శ్రమ పడడానికి కూడా పిలవబడ్డాం అని కూడా తెలుపుతాడు. అలాగే పౌలు, తాను బంధించబడి ఉన్నప్పటికీ దేవుని వాక్యం ఏమాత్రం బంధించి ఉండబడలేదు అని కూడా తెలియజేస్తాడు. సువార్త ప్రచురిస్తున్న మనం, ప్రతీ స్థలంలోనూ ఇటువంటి అనుభవాన్నే కలిగి ఉంటున్నాము కూడా, ఎంతో వ్యతిరేకతని ఎదుర్కొంటున్నప్పటికీ సువార్త దావాగ్ని వలె విస్తరిస్తూనే ఉంది.

ఈ అధ్యాయం తర్వాత వచనాలైన 2 తిమోతి 2: 15 లో కూడా, సువార్త నిమిత్తం లేక దైవ సత్యవాక్యం నిమిత్తం తాను ఎన్నడూ సిగ్గుపడలేదని పౌలు తెలియజేస్తూ, తన శిష్యుడు మూడు విషయాలలో దేవుని సన్నిధిలో తనని తాను సమర్పించుకోవాలని అంటాడు. అందులో మొదటిగా, దేవుని విషయంలో యోగ్యునిగా ఉండాలని; రెండవదిగా, దేవుని యెదుట సిగ్గుపడనక్కర్లేని పనివానిగా ఉండాలని; మూడవదిగా, సత్య వాక్యాన్ని సరిగ్గా ఉపదేశించే వానిగా ఉండాలని తెలియజేస్తాడు. కాబట్టి, మనం యోగ్యులుగా ఉంటూ ప్రతీ సమయంలోనూ, ప్రతీ స్థలమునందు సువార్త ప్రకటించే వారిగా ఉండాలి. పౌలు, 2 తిమోతి 4:2 లో చెప్పినట్లు- "వాక్యము ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుము, ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" అన్నట్లుగా వాక్యాన్ని అనుసరించాలి.

### పెయింట్ క్రిస్మస్ కార్యక్రమం

డిసెంబర్ 20, 21 తారీఖులలో పెయింట్ మిషను ఫీల్డ్‌లో క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విస్తారంగా 20,000 మందికి పైగా ప్రజానీకం హాజరయ్యారు. వీళ్ళతో పాటు అనేకమంది విశ్వాసులు, నాయకులు హాజరై వారితో పాటు అనేకమందిని ఈ కార్యక్రమానికి తీసుకుని వచ్చారు.

### సంఖ్వి హాస్టల్ మొదటి అంతస్తు ప్రతిష్టాపన.

డిసెంబర్ 22వ తారీఖున మహారాష్ట్రలోని సంఖ్వి బాలుర హాస్టల్ మొదటి అంతస్తును దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది. ఈ ప్రార్థనా కూడికకు హాస్టల్ చిన్నారులతో పాటు వారి వారి తల్లిదండ్రులు, మిషనరీలూ హాజరై దేవుని మహిమపరిచారు. ఈ హాస్టల్‌ని మరింత మంది వినియోగించగలిగేటందుకై విశాలమైన స్థలంలో నిర్మించడంలో సహకరించిన దాతలందరికీ ఎఫ్ఎంపిబి కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

### తమిళనాడు మిషనరీల సందర్శన

డిసెంబర్ 27-29 తారీకుల మధ్య నేను తమిళనాడులో పరిచర్య చేస్తున్న మిషనరీల్ని సందర్శించి, వారితో మంచి సహవాస సమయాన్ని కలిగి ఉన్నాను. తద్వారా పరిచర్యను మరింత చక్కగా ముందుకు తీసుకెళ్లగలిగే అనేక అంశాల గురించి తెలుసుకున్నాను.

### ట్యుటికోరిన్ పోలీసు శాఖ వారి ప్రార్థన, కుటుంబికుల ఆత్మీయ సమ్మేళనం

జనవరి 5వ తారీఖున ట్యుటికోరిన్ పోలీస్ శాఖ ప్రార్థనా సహవాసాన్ని బట్టి, అక్కడి నాయకుల్ని బట్టీ దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను. ఎంతో ఒత్తిడితో కూడుకున్న విధులు నిర్వహిస్తూ ఈ విభాగంలో పనిచేస్తున్న క్రైస్తవ పోలీసు

సహోదరులు, దైవమహిర్థం కూడుకుని దేశం కోసం, తమ డిపార్ట్మెంట్ కోసం ప్రార్థించారు. ఈ ప్రార్థనా కూడికలో వారు పంచుకున్న సాక్ష్యాల ద్వారా దేవుడు వారి మధ్య చేస్తున్న అనేక అద్భుతాల గురించి తెలుసుకున్నాను. ఈ కూడికలో పాల్గొని, దైవ వర్తమానం అందించేందుకు దేవుడు నాకు కృప చూపారు.

### క్రిస్టియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారితో భేటీ

క్రిస్టియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారి కార్యనిర్వాహక నిర్దేశకులు, వివిధ కార్యక్రమాల నిర్వాహక అధిపతులైన వారితో భేటీయై, మన విభాగ కార్యదర్శులు, మిషనరీలకు అవసరమైన నాయకత్వ, పరిపాలన శిక్షణలను అందించగల పలు అంశాలను చర్చించాం. మన మిషనరీలకు, కార్యదర్శులకు 3 రకాలైన శిక్షణలను ఆయా తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించాం. మన సంస్థకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు, వాటి నిర్వహణ వంటి విషయాలలో ఈ శిక్షణా కార్యక్రమం ప్రభావవంత ఫలితాలు ఇవ్వగలుగునట్లు దేవుని కృపకై ప్రార్థించగలరు.

### చిత్తూరు, అనంతపూర్ మిషన్ ఫీల్డ్ల సందర్శన

జనవరి 8వ తారీఖున ఆంధ్రప్రదేశ్‌లో పరిచర్య చేస్తున్న మిషనరీలను ఆయా మిషను ఫీల్డ్‌లలో కలవడం జరిగింది. అక్కడ చేసిన వివిధ పరిశీలనాంశాలను బట్టి, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించడం జరిగింది.

**ఫిబ్రవరి నెలలో నిర్వహించబోతున్న వివిధ కార్యక్రమాల గురించి ప్రార్థించగలరు**

### ఖాందేశ్ సందర్శన

ఫిబ్రవరి 1,2 తారీఖులలో నేను, ఖాందేశ్ ప్రాంత మిషను ఫీల్డ్ల సందర్శనకు వెళ్లనున్నాను.

### జాతీయ ప్రణాళికా సదస్సు

2025 వ సంవత్సరానికి గాను జాతీయ ప్రణాళికా సదస్సును ఫిబ్రవరి 8, 9 తారీకులలో నిర్వహించబోతున్నాం. కాబట్టి అన్ని కార్యక్రమాలూ సజావుగా ప్రణాళికరించటానికై ప్రార్థించగలరు. 7వ తారీఖు నిర్వహించనున్న ఉపవాస ప్రార్థన కోసం కూడా ప్రార్థించగలరు.

### కార్యనిర్వాహక కమిటీ వారి ప్రార్థనా కూడిక

ఫిబ్రవరి 10వ తారీఖున కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ ఉండబోతుంది. ఈ కూడికలో చర్చించబోతున్న వివిధ అంశాలు ఫలభరితమవుటకు ప్రార్థించగలరు.

### ఉత్తర భారత మొబిలైజేషన్ వారికై శిక్షణా శిబిరం

ఫిబ్రవరి 11వ తారీఖున ఉత్తర భారత దేశ మొబిలైజేషన్ మిషనరీల కొరకు, చెన్నైలో శిక్షణా శిబిరాన్ని కలిగి ఉండబోతున్నాం.

### ప్రాదేశిక కార్యదర్శుల ప్రార్థనా సదస్సు

చెన్నై పట్టణంలో రెండు రోజులపాటు ప్రాదేశిక కార్యదర్శుల ప్రార్థనా సదస్సు ఉండబోతుంది.

### ప్రాంతీయ కార్యదర్శుల శిక్షణ

పరిపాలన, నాయకత్వ అంశాలను గూర్చిన శిక్షణకై ప్రాంతీయ కార్యదర్శుల కొరకు ఒక శిక్షణా శిబిరాన్ని నిర్వహించబోతున్నాం.

### విశ్రాంత మిషనరీల ప్రార్థనా సదస్సు

2025 ఫిబ్రవరి 19, 20 తారీకులలో విశ్రాంత మిషనరీలు మధురైలో ప్రార్థనా కూడికను కలిగి ఉండబోతున్నారు.

### ఛత్తీస్‌ఘర్ రజతోత్సవం

ఫిబ్రవరి 21-23 తారీకుల మధ్య చత్తీస్‌ఘర్ ఎఫ్ఎంపిబి బృందం వారు, ఛత్తీస్‌ఘర్‌లో మన పరిచర్య 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో, దేవుడు తమ పట్ల చూపిన విశ్వాస్యతను బట్టి రజతోత్సవ ప్రార్థనా కూడుకను నిర్వహించబోతున్నారు. ఈ కూడిక ద్వారా అక్కడి విశ్వాసులందరూ క్రీస్తు కొరకు అనేక ఆత్మలను గెలవడానికి ప్రేరణ పొందునట్లు ప్రార్థించగలరు.

రానున్న 6 సంవత్సరాలలో 1000 మంది మిషనరీలను ప్రభువు కొరకై లేపాలనే తమిళనాడు మొబిలైజేషన్ వారి ప్రణాళిక ఫలించునట్లు దయతో ప్రార్థించగలరు. దేవుని కృపలో వారు ఆ లక్ష్యాన్ని చేరడానికి మీ ప్రార్థనల అవసరత ఎంతో ఉంది.

ప్రియ పాఠకులు, ప్రార్థనా యోధులారా! భారతదేశ ప్రజల రూపాంతరం మారుమనస్సు కొరకు ఎంతో నిబద్ధతతో క్రమం తప్పకుండా మీరు చేస్తున్న ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలను బట్టి, తద్వారా సువార్తలో దేవుడు మాకు చేస్తున్న సహాయ సహకారాలు బట్టి మీకు, దేవునికి వందనాలు తెలియజేస్తున్నాను. మిమ్మల్ని అందరిని మా ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటూ ఉన్నాం. దేవుని కృప మీ అందరితో సదాకాలం వుండును గాక!

ప్రభువు పరిచర్యలో మీ సహ సేవకుడు



**జాన్ బెర్లిన్ ఎస్**

# దేవుని వాక్యంలో నిలిచి ఉండుట



స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం (ఎఫ్ఎంపిబి), నిరంతరం ఎదిగే మిషనరీ సంస్థగా దేవుడు ఆశీర్వదిస్తూ ఉన్నారు. నేటికి మనం ఈ స్థాయికి ఎదిగి విస్తరించామంటే అది ముఖ్యంగా ప్రార్థనా శక్తి మరియు మన పెద్దలు ఇచ్చిన 9 ప్రాథమిక నియమావళుల వలన మాత్రమే సాధ్యపడింది. దైవ కృపలో మనం నేటికీ ఈ ప్రాథమిక సూత్రాలను పాటించగలుగుతున్నాం. 2025 సంవత్సరంలో, ఈ ప్రాథమిక సూత్రాలను ధ్యానిస్తూ,వాటిని ప్రతిబింబించదలిచాం. వాటిలో మొదటిదైన **"దేవుని వాక్యంలో నిలిచి ఉండుటం"** (1 యోహాను 3: 24) ను ఈ నెల ధ్యానిద్దాం.

ఈ నెల సంచికలో **"దేవుని వాక్యంలో నిలిచి ఉండటం"** (1 యోహాను 3:24) అనే మన మొట్టమొదటి ప్రాథమిక నియమావళిని ధ్యానిస్తూ, మన జీవితాల్లో ఆ సూత్రానికి తగినట్లు విశ్వసనీయంగా జీవిస్తున్నామా లేదా అని పరీక్షించుకుందాం. క్రీస్తు శిష్యులమైన మనం, దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమేకాక ఆ ప్రకారం జీవించడానికి కూడా పిలువబడ్డాం. ఇతరులలోని తప్పిదాలను చూపించడం ఎంతో తేలిక, అయితే దైవ నిబంధనల ప్రకారం మన జీవితం ఉన్నదో లేదో తరిచి చూసుకోవడం కూడా ఎంతో అవసరం. ప్రతి క్రైస్తవుని క్రియలు, అతని వ్యక్తిగత జీవితంలోనూ పరిచర్యా జీవితంలోను ఎంతో లోతైన ప్రమేయాన్ని కలిగి ఉంటాయి.

దేవుని వాక్యంలో నిలచి ఉండటం అంటే, వాక్యానికి తాత్కాలికమైన నిబద్ధతను చూపటం కాదు, ఆ నిబద్ధతతో జీవితాంతం నిలిచి ఉండటం. దేవుడు మన జీవితాల నుండి ఇదే కోరుకుంటున్నారు. దేవుని ఆజ్ఞలు మన హృదయంలో నిరంతరం ఉబుకుతూ ఉండాలి, అది కేవలం వాక్య జ్ఞానంగా ఉండకూడదు. దైవ వాక్య జ్ఞానం ప్రతీ దినం అనుసరణీయంగా ఉండాలి. మరో విధంగా చెప్పాలంటే, పలు రాజకీయ నాయకులు, గురువులు సైతం తమ వాగ్దానాలను నిలబెట్టుకోవడానికే ప్రయత్నిస్తారు. అయితే క్రైస్తవులమైన మనం ఏమాత్రం చలించని విధానంలో దేవుని వాగ్దానం పట్ల లోతైన నిబద్ధతను కలిగి ఉండాలి.

క్రియా రూపంగా నిలిచి ఉండడం. మనం దేవుని వాక్యాన్ని అనుదినం చదువుతూ, వింటూ లేక వర్తమానాల్ని వింటూ ఉండవచ్చు. అయితే అది ఏమాత్రం సరిపోదు, ఆ ఆజ్ఞలు మన జీవితాల్ని నిజంగా నడిపించేవిగా చేసుకోవడం ఎంతో ముఖ్యం. "ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము" అని (1 యోహాను 3: 24) మనం జీవించవలసిన జీవితం గురించి ఎంతో స్పష్టంగా మనకు తెలియజేస్తుంది.

ఎప్పుడైతే మనం దేవుని వాక్యంలో నిలిచియుంటామో అప్పుడు మనం క్రీస్తులో జీవిస్తాము, క్రీస్తు మనలో జీవిస్తారు. దేవుని మాటలు, ఆజ్ఞలు, కట్టడలు, ఉపదేశాలగా ఉన్నవి. దేవుని వాక్యంలో నిలిచి ఉండాలి అంటే, మొదటిగా మనం ఆ వాక్యాన్ని విశ్వసించాలి, ఆ

తరువాత దాన్ని మనదిగా స్వీకరించాలి, ఆ ప్రకారంగా జీవించాలి. ఈ వాక్యం, కేవలం కొన్ని బోధనల కూర్పు కాదు - ఈ వాక్యమే దేవుడు. యోహాను 1:1 లో "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యమే దేవుడై యుండెను "అని మనకు తెలియజేస్తుంది. అలాగే యోహాను 1: 14- "ఆ వాక్యము శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడిగా మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" అని ఉంటుంది. ఎప్పుడైతే మనం ఆయనలో నిలిచి ఉంటామో అప్పుడు మన జీవితాలు సమూలంగా రూపాంతరం చెందుతాయి .

### అత్యధికంగా ఫలించే జీవితం

యోహాను 15:5 లో యేసు- "ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును" అని అంటారు. ఎప్పుడైతే మనం దేవుని వాక్యంలో నిలిచియుంటామో అప్పుడు అత్యధికంగా ఫలిస్తాం. అప్పుడు మన జీవితం దైవ రాజ్య విస్తరణలో ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే యోహాను 15:18 లో- "మీరు బహుగా ఫలించడం వలన నా తండ్రి మహిమపరచబడును. ఇందువలన మీరు నా శిష్యులగుదురు" అని కూడా యేసు అంటారు. ఆయనయందు నిజంగా నిలిచి ఉండి ఆయనలో నిలచియున్నప్పుడు మన జీవితం ఫలభరితమవుతుంది. తద్వారా అనేక జీవితాలు ప్రభావానికి గురవుతాయి, దేవునికి మహిమ కలుగుతుంది. అటువంటి ఫలించే జీవితాలను జీవిద్దామా!

### పొందుకునే జీవితం:

యోహాను 15:7లో- "నాయందు మీరును మీ యందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడునతుంది" అని యేసు వాగ్దానం చేశారు. ఎప్పుడైతే మనం దేవుని వాక్యంలో నిలిచి ఉంటామో మన ప్రార్థనలు ఆయన చిత్త ప్రకారమైనవిగా ఉంటాయి, అప్పుడు ఆయన మన విజ్ఞాపనను అంగీకరించి మనల్ని ఆశీర్వదిస్తారు. అయితే ఈ ఆశీర్వాదానికి ఒక షరతు ఉంది!! అది, మనం ఆయన వాక్యంలో తప్పక నిలిచి ఉండాలి. సామెతలు 28:9లో- "ధర్మశాస్త్రము వినబడకుండా చెవిని తొలగించుకుని వాని ప్రార్థన హేయము" అని వ్రాయబడి ఉంది. మనం దేవుని వాక్యంలో నిలిచి ఉంటే, అప్పుడు మన ప్రార్థనలు ఎంతో ప్రభావపూర్వకంగా ఆయనతో చిత్తంతో ముడిపడి ఉంటాయి, అప్పుడు మెండుగా ఆశీర్వదించబడతాం. ఆయన చిత్త ప్రకారం జీవిస్తూ, ఆయన చిత్త ప్రకారం పొందే వారిగా ఉందామా!

### కట్టబడిన జీవితం:

మత్తయి 7:24 లో- "ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండ మీద తన ఇల్లు కట్టుకున్న బుద్ధిమంతుని పోలియుండును" అని ఉంటుంది. కేవలం దేవుని వాక్యాన్ని వింటే మాత్రమే సరిపోదు, మనం ఆ వాక్యప్రకారం మన జీవిత క్రియలన్నీ ఆచరణీయంగా పాటించాలి. మన ఆత్మీయ జీవితాల గురించి క్రీస్తు స్పష్టమైన ఆశని కలిగి ఉన్నాడు. ఈ ప్రపంచం- పాపం, అన్యాయం, చీకటితో నిండి ఉంది. కాబట్టి, మనం దేవుని వాక్యము అనే గట్టి పునాది మీద మన జీవితాల్ని నిలుపుకోవాలి. అప్పుడు మాత్రమే మన జీవితాలు బలంగా, స్థిరంగా ఎంతో కాలం నిలిచి ఉంటాయి. ఆ వాక్యం మీద మన జీవితాల్ని కట్టుకుని జీవిద్దామా!

### దేవుని వాక్యంలో నిలిచి ఉండేటందుకు పిలుపు:

ప్రియ దేవుని జనాంగమా, ఎఫ్ఎంపిబి పరిచర్యలో మీరు ఒక సభ్యుడుగానో సహాయకారిగానో ప్రార్థన బృంద భాగస్వామిగానో లేక నాయకుడిగానో ఉంటూ ఉండవచ్చు. ఈ కొత్త సంవత్సరంలో మనం మన ప్రాథమిక సూత్రాల నియామలకు తగినట్లుగా జీవిస్తూ, వాటిని ప్రతిబింబింపచేయాలని కోరుకుంటున్నాం. మన రోజువారీ జీవితంలో దేవుని వాక్యానికి తగ్గట్టుగా జీవించాలనే నిబద్ధతను కలిగి ఉందాం. అనేకులకు మన జీవితాలను మాదిరికరంగా చూపుతూ, దేవుని వాక్యంలో నిలిచి ఉంటూ, ఆ ప్రకారంగా జీవించినప్పుడు జరిగే రూపాంతరతను అనేకులకు చూపిద్దాం. మనం కేవలం వినేవారిగా మాత్రమే కాక, క్రియలలో చూపించేవారిగా ఉంటూ దేవుని ప్రేమను మన చుట్టుపక్కల ఉన్న ప్రపంచానికి చూపుతూ, దేవుని వాక్యంలో నిలిచి ఉందాం.

**- రెవ. డానియల్ థామస్**

కార్యదర్శి తమిళనాడు- పాండి మొబిలైజేషన్



# ప్రార్థించగలరు

## బోర్డు పరీక్షల కొరకు సిద్ధపడుతున్న విద్యార్థుల కొరకు

2024 25 విద్యా సంవత్సరానికి గాను 10, 12 వ తరగతుల పరీక్షలకు సిద్ధపడుతున్న మన మిషనరీ పిల్లలని దయతో మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోగలరు.

అలాగే మన ఎఫ్ఎంపిబి సభ్యుల మన మిషనరీ హోంలలో ఉంటూ పబ్లిక్ ప్రశ్నలకు హాజరవుతున్న చిన్నారులను కూడా మీ అనుదిన ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.

## 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు

| సంఖ్య. | విద్యార్థి పేరు | | తల్లి/ తండ్రి పేరు |
|---|---|---|---|
| 1. | అలోన్ సో | - | రెవ కుమార్ పాల్ .కె |
| 2. | అనురాగ్ జాన్ | - | శ్రీ మిర్జియో కిస్కు |
| 3. | జోయల్ పాల్ | - | శ్రీ పాల్ డేనియల్ వి |
| 4. | మార్క్ డేనియల్ వి | - | రెవ విజయ్ కుమార్ కె |
| 5. | జెబా గ్రేషియా | - | శ్రీ. కుమార్ వి |
| 6. | ఎమిల్ బ్రెయినార్డ్ | - | రెవ శ్రీనివాసన్ జె |
| 7. | మేరీ ప్లెస్సర్ | - | శ్రీ శివశంకరన్ |
| 8. | జైన్ ప్రిన్స్ డేవిడ్ | - | శ్రీ సంజీబ్ ఆనంద్ |
| 9. | జైన్ ప్రిన్స్ సాల్మన్ | - | శ్రీ సంజీబ్ ఆనంద్ |
| 10. | సామ్ గోల్డెన్ రాజ్ | - | శ్రీ విజయ్ బాబు యస్ |
| 11. | ఆలెక్స్ మ్యాథ్యూ పాణి | - | శ్రీ మనోజ్ కుమార్ పాణి |
| 12. | బినోబిన్ శామ్యూల్ | - | శ్రీ విను ఎం |
| 13. | సృష్టి కుమారి రమేష్ భాయ్ | - | రెవ వసావా రమేష్ భాయ్ ఉల్ సింగ్ |
| 14. | స్టీవెన్ కుమార్ వాడేకర్ | - | శ్రీ వాడేకర్ దిలీప్ భాయ్ రంగు భాయ్ |
| 15. | యాష్లే లేవిస్ | - | శ్రీ సెంథిల్ మురుగన్. వి |
| 16. | కె .నింగ్ డౌబౌ | - | శ్రీ డిటింగ్ బౌ |
| 17. | నిస్సి వసావా | - | రెవ ఆజు భాయ్ రాము భాయ్ |
| 18 | ప్రిన్స్ కుమార్ వాఘేరా | - | శ్రీ వాఘేరా ప్రమోద్ కుమార్ |
| 19. | సుస్మిత సలోని | - | సర్కార్ రమేష్ బాయ్ |
| 20. | డేవిడ్ పన్నా | - | శ్రీ జహార్ సాయి పన్నా |
| 21. | ఫ్రాగ్నెన్స్ లార్డ్ | - | రెవ.థంగ్వే సంగతం |
| 22. | యూనిస్ సింధుజ | - | రామముని జేబీవీ ప్రసాద్ |

| | | |
|---|---|---|
| 23. గిఫ్టన్ చంద్రా మరి | - | శ్రీ గజేన్ చంద్రామరి |
| 24. సామ్ గ్లాడ్సన్ | - | రెవ. గోపికృష్ణన్ ఎం |
| 25. ప్రేమ్ రిచర్డ్ | - | రెవ జాన్ డేవిడ్ |
| 26. లిడియా శాలిని ఎస్ | - | శ్రీ శంకర్ యమ్ |
| 27. జాస్మిన్ ఏంజెల్ | - | రెవ జస్టిన్ వై |
| 28. గిఫ్ట్ సన్ రాజ్ | - | శ్రీ పుష్ప రాజ్ ఆర్ |
| 29. జాన్ బెర్నార్డ్ | - | శ్రీ అరుళ్ రాజ్ ఎబినేజర్ డి |
| 30. సందేశ్ యన్ | - | శ్రీ బాలాజీ నేతాళం |
| 31. అజరియా శామ్యూల్ రాజ్ | - | శ్రీ జాన్ అరుళ్ రాజ్ |
| 32. రేచల్ జీరో | - | శ్రీమతి సిప్పోరా |

## 2024-25 వ విద్యా సంవత్సరానికి గాను 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు

| సంఖ్య. విద్యార్థి పేరు | | తల్లి/ తండ్రి పేరు |
|---|---|---|
| 1. అషిన్ అలెక్స్ ప్రసాద్ | - | రెవ జాన్ కుమార్ సి |
| 2. జోవిత సన్నిధి | - | శ్రీ బెంజమిన్ బి |
| 3. పాల్ జాయ్ సన్ | - | రెవ పొన్ను సామి యస్ |
| 4. కాలేబ్ బ్రెయినార్డ్ రాజ్ వి | - | విజయన్. టి |
| 5. ఆయుష్ బిభోర్ కిస్కు | - | శ్రీ మిర్జో కిస్కు |
| 6. నితిన్ ఎబినేజర్ బుయ్ న్యా | - | రెవ లల్లీన్ బుయ్ న్యా |
| 7. అబిగా గ్రేస్ | - | శ్రీ ఎడ్వర్డ్ రాజాదురై ఆర్ |
| 8. జాయిస్ ఏంజలిన్ బి | - | రెవ అమీర్ కాంత దిగల్ |
| 9. నైతిక్ కుమార్ | - | రెవ సోమా భాయ్ వాలు భాయ్ |
| 10. ఎర్నెస్ట్ కమలేష్ | - | శ్రీ గమిత్ కమలేష్ సింగా భాయ్ |
| 11. జెబా మెర్సియా | - | శ్రీ కుమార్ .వి |
| 12. ఇడ జయ షారోన్ డి | - | రెవ డేనియల్ యస్ -రెవ.సెంథిల్ కుమార్ పి |
| 13. జోసెఫ్ డేనియల్ | - | కుమార్ పి |
| 14. సలోని పాణి | - | మనోజ్ కుమార్ పాణి |
| 15. చన్ కిమ్ కె | - | శ్రీ దితుంగ్ భౌ కె |
| 16. పియర్సన్ ప్రిన్స్ | - | రెవ బోర్సత్ బాబు భాయ్ చిమన్ భాయ్ |
| 17. ఎమెలిన్ షారోన్ కె ఎస్ | - | శ్రీ కింగ్స్లీ ఏ ఆర్ |
| 18. రోషిని | - | శ్రీ పాడ్వి సోమాలియా మాన్సూబాయి |
| 19. రాగ్నాల్డ్ | - | శ్రీ పాల్ రాజ్ ఆర్ |
| 20. విజయకుమార్ నాయక్ | - | రెవ మంజ్యా నాయక్ జి |
| 21. బ్రెన్సీ జాస్మిన్ | - | శ్రీ బర్నబాస్ ఏ |
| 22. షెర్విన్ ఎబినేజర్ | - | శ్రీ జెబా కుమార్ పి |
| 23. క్రిష్టినా ప్రీతి ఏంజెల్ | - | శ్రీ దురై సామి కె |
| 24. జడ్సన్ టేలర్ | - | రెవ. జస్టిన్ వై |
| 25. మెల్విన్ బ్లెస్సో | - | శ్రీ మిత్రన్ యన్ |
| 26. స్వీట్లిన్ రేచల్ జె | - | రెవ జాన్ పెనిన్ జె |
| 27. అనురాగ జి | - | శ్రీ గడ్డం శ్రీనివాసరావు |

# వెళ్ళ లేక పంపు

## ఎఫ్ఎంపిబి వారి చిహ్నం చరిత్ర

ఒక ఉద్యమ చిహ్నం/గుర్తు ఆ ఉద్యమ దర్శనాన్ని, ఉద్దేశ్యాన్ని ఎంతో శక్తివంతంగా చూపిస్తుంది. స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా బృందం వారి చిహ్నం, మన ప్రాథమిక దర్శన, నియమావళుల ఆధారంగా నక్షత్రం రూపున తయారు చేయబడింది. మన అనుభవశీల మిషనరీ శ్రీ నవనీధరన్ అన్నన్ గారిని కలిసి, వారి నుండి అనేక వివరాలు సేకరించి వాటిని మీకు తెలియజేస్తున్నాం. స్నేహితుల సౌవార్తిక ప్రార్థన బృందం వారి చిహ్నం గురించి, దాని వెనుక దాగి ఉన్న అర్థాల గురించీ మన సభ్యులందరూ తెలుసుకోవడం ఎంతో అవసరం.

1966 వ సంవత్సరంలో డాక్టర్ విలియమ్స్ గారు ఆరైకూవల్ సంచికకి సంచాలకులుగా ఉన్న సమయంలో, శ్రీ దొరై స్వామి అనే కళాకారుడు మన సంస్థకు సంబంధించిన మొట్టమొదటి చిహ్నాన్ని తయారు చేశారు. ఆ తరువాత 1974లో డాక్టర్ అనిల్ జెబసింగ్ గారు మన సంస్థకు ప్రధాన కార్యదర్శిగా ఉంటున్న సమయంలో మరొక కొత్త కళాకారుడు, మన మిషనరీ శ్రీ నవనీధరన్ అన్నన్ గారి ద్వారా మార్కు 16:15 వచనమైన- "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి" ను ఆధారం చేసుకుని మరొక కొత్త చిహ్నాన్ని రూపొందించవలసిందిగా ప్రోత్సహించారు.

ఎమిల్ అన్నన్ గారు మన చిహ్నంలోని వివిధ గుర్తులను ఈ క్రింద విధంగా వివరించారు:

**1.మన చిహ్నం మధ్యలో ఉన్న సిలువ:** లోక పాపాలను మోసుకుపోయే దేవుని గొర్రె పిల్లకు సాదృశ్యమైన యేసుక్రీస్తును సిలువ సూచిస్తూ ఉంది. మన ఉద్యమం మొత్తానికీ క్రీస్తే నాయకుడు, హృదయ కేంద్రీకమై ఉన్నాడని ఇది సూచిస్తుంది.

**2. సిలువ క్రింద ఉన్న బైబిల్:** బైబిల్ మొత్తం, సిలువ కేంద్రిత సందేశమైన సువార్తను అందిస్తూ ఉంటుంది. మన విశ్వాసానికి పరిశుద్ధ గ్రంథమే మూలాధారం. మన పరిచర్య, ప్రణాళికలు అన్నీ దేవుని వాక్య మూలాధారంగానే తయారవుతాయి.

**3. బైబిల్ కింద ఉన్న ప్రపంచం:** ఈ లోకమంతటికీ సువార్తను ప్రకటించాలనేందుకు గుర్తుగా, ప్రపంచ పటాన్ని ఉంచడం జరిగింది.

**4. ప్రపంచ పటాన్ని చుట్టి ఉన్న బూర:** ప్రతి క్రైస్తవుడూ సువార్తను అత్యావశ్యకంగా ప్రకటించాలని, ఇది సూచిస్తుంది.

**5. చిహ్నం చుట్టూ ఉన్న 8 బాణాల గుర్తులు:** ఈ బాణాల గుర్తులు సువార్త అందించవలసిన- తూర్పు, పడమర, ఉత్తర,దక్షిణ దిక్కులు మరియు మిగిలిన నాలుగు దిశలను సూచిస్తూ ఉంటాయి. మన దర్శనాన్ని మరింత నొక్కి వక్కాణిస్తు, ఆ బాణాలను అక్షరబద్ధం చేస్తూ, ఇంగ్లీష్ పదాలైన 'గో ఆర్ సెండ్" ల రూపంలో వాటిని చిత్రీకరించడం జరిగింది. ఈ బాణాలను మార్కు 16:15 వచన ఆధారంగా, ఆ తర్వాత కాలంలో శ్రీ కింగ్స్లే అరుణోదయ కుమార్ గారు సరికొత్తగా రూపొందించారు.

సహోదరుడు నవనీధరన్ అన్నన్ గారు తాను రూపొందించిన చిహ్నంలో, ప్రపంచమంతటికి సువార్త అందించవల

సిన విషయన్ని జ్ఞాపకం చేస్తూ సిలువని, దాన్ని ప్రకటించేందుకు అవసరమైన పిలుపు గురించి బూరను, అన్ని దిశలలో సువార్త అందించవలసిన అత్యావశ్యకతను గుర్తు చేస్తూ ఎనిమిది బాణాలను చిత్రీకరించారు.

మన చిహ్నం గురించి పూర్తిగా అర్థం చేసుకున్న మనం, మన జీవితాలకు బైబిల్‌ను కేంద్రంగా చేసుకోవాలి, క్రీస్తు కొరకు ప్రయాసపడాలి, అందుకై  ఏ దిశలోనైనా వెళ్ళుటకు, ఎటువంటి అవాంతరాలనైనా ఎదుర్కొనుటకు సిద్ధపడుతూ, సువార్తను ప్రకటించేందుకు ఆయత్తమవ్వాలి. మన చిహ్నం, మన సంస్థలోనే ప్రతీ ఒక్కరి విధిని, బాధ్యతను సూటిగా గుర్తు చేస్తూ ఉంటుంది. సంపూర్ణ కాల పరిచర్యకు పిలవబడని వారు  సైతం, ప్రార్థన- ఇతరత్రా సహాయ సహకారాలు అందించడంలో ప్రాముఖ్యమైన పాత్ర వహించేందుకు అవకాశం ఎంతో ఉంది.

ప్రతి వ్యక్తీ కల్వరి ప్రేమ గురించి తెలుసుకునేంతవరకూ, ప్రతీ క్రైస్తవుడూ తొట్రుపడకుండా క్రీస్తు పిలుపుకు అనుగుణంగా ప్రేషిత సేవ చేయాలి.

మన చిహ్నం గురించిన లోతైన జ్ఞానం కలిగినవారిగా అత్యుత్సాహం, నిబద్ధతలు కలిగి దేవుని పరిచర్య చేద్దాం.



# వయనాడులో మట్టి చరియలు జారిపడిన బాధితులకు ఆర్థిక, సహాయ సహకారాలు

వయనాడులో 2024 జులై 30 జరిగిన మట్టి చరియలు జారిపడిన సంఘటన అత్యంత విషాదకరమైంది. ఆ రోజు రెండు సార్లు జరిగిన ఈ విపత్తు విస్తారమైన విధ్వంసాన్ని సృష్టించింది. నిద్రలోనే వేలాదిమంది ప్రాణాలు విడవటం అత్యంత విషాదకరం. ఈ విపత్తు కేరళ రాష్ట్రాన్ని, వయనాడు జిల్లాని, మెప్పాడి పంచాయతీ మరియు ముండక్కై, సురాల్ మలై గ్రామాలను శిథిలాల మయం చేసింది.

దైవ కృపవలన, మేము తక్షణమే ఆ విపత్తు జరిగిన ప్రాంతాలను సందర్శించి అక్కడి వారి అవసరాలను తీరుస్తూ కొంతమేరకు సహాయం చేయగలిగాము. డిసెంబర్ 16వ తారీఖున రెవ. థామస్ మాథ్యూ గారు, రెవ. అబ్రహాం థామస్ గారు,  రెవ. బాబు గారు మరియు రెవ గోల్డెన్ జో ఇన్బరాజు గార్లు ఒక బృందాన్ని ఏర్పరచి మరొకసారి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి ప్రభావిత కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి సహాయ సహకారాలు అందించారు. ఆ విపత్తు బారిన పడిన  30 కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చడం కొరకు నాలుగు లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. దేవుడు ఆ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చే నిధులను అనుగ్రహించుటకు మరియు ఈ విపత్తు బారిన పడిన కుటుంబాలు యేసుక్రీస్తు వారి ప్రేమ ఆదరణ నిరీక్షణల ద్వారా ఆదరింపబడునట్లు ప్రార్థించగలరు.



– **గోల్డెన్ ఇన్బరాజ్**, రీజనల్ మొబలైజేషన్ సెక్రటరీ, కాలికట్

But As For Me And My House, We will serve the Lord. (Joshua 24:15)

*friends missionary prayer band* **BENGALURU - SCAN**

# Family Spiritual Retreat

Theme: **More Than These** (John 21:15)

## 23rd February 2025 Sunday 11 am to 5 pm

**Guest Speaker:**
Rev. D.Paul Solomon **(FMPB-Chennai)**

Presided by:
Rev. Satish Timothy Paul
(Presbyter-In-Charge)

Venue:
CSI St. Luke's Church,
Chamrajpet, Bengaluru.

REGISTRATION:
**Per Adult ₹ 50**
**Per Child ₹ 30**

**All the Christians**
**Pray Participate and recive**
**the God's Blessings**
Separate Session for Children.

For Contacts: 78890 50020 | 75892 29388 Email: justin.y@fmpb.org

# FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code

**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

# మిషనరీ ప్రతిష్ఠాపన



ఎఫ్ఎంపిబి పశ్చిమ ముంబై ప్రార్థనా బృందం వారి తరపున, 2025 జనవరి 12వ తారీఖున థానే, ది తమిళనాడు మెథడిస్ట్ చర్చి పాస్టర్ గారు రెవ ఎస్ రత్న మొణి గారు మహారాష్ట్ర లోని కాందేష్ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న మన మిషనరీ కుటుంబాన్ని ద ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ ఆఫ్ ఇండియా నందు దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ఈ మిషనరీ కుటుంబానికి శ్రీ. గాడ్విన్ ధర్మసేన గారు, ద ఆమెన్ కుళం ప్రార్థనా బృందం వారు తమ అనుదిన ప్రార్థనలు మరియు ఇతరత్రా సహాయసహకారాలతో దాతృత్వం వహిస్తున్నారు.

– రెవ ఆర్ అరుళ్ మణి,
మొబిలైజేషన్ కార్యదర్శి- పశ్చిమ ముంబై

# 2030 నాటికి వెయ్యి మిషనరీ హృదయాలు

భారతదేశంలోని విభిన్న తెగల మధ్య దేవుని సువార్తను అందించేందుకై పిలువబడిన యవ్వన యువతీ యువకులను ఐక్యపరిచే అతి పెద్ద, చురుకైన వేదికగా స్నేహితుల సార్వత్రిక ప్రార్థన బృందం విస్తరించింది. భారతదేశం పట్ల దేవుని ఉద్దేశ్యాలను నెరవేర్చడం కోసం, భారం కలిగిన వేలాది మంది వ్యక్తుల అవసరత ఎంతో ఉంది. దేవుని నడిపింపు కోరుతూ తమిళనాడు మొబిలైజేషన్ మిషనరీలు మరియు ఇతర ప్రధాన నాయకులు ప్రార్థనలో కూడినప్పుడు వారి మెదడులో దేవుడు ఈ దర్శనాన్ని పుట్టించారు. ఈ మిషన్ ద్వారా 2030 నాటికి 1,000 మంది క్రొత్త యవ్వన మిషనరీలను గుర్తించి, వారిని మిశ్రమ సంస్కృతుల ప్రజా సమూహాల రక్షణ కోసం ఆయత్తపరచవలసి ఉంది.

ఈ దర్శన నెరవేర్పు కొరకు మీ అందరి తక్షణ ప్రార్థనలు అవసరత ఎంతో ఉంది. "తన కోతకు పని వారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడి" అని మత్తయి 9:38 వాక్యం మనకి ఎప్పుడూ జ్ఞాపకం చేస్తూ ఉంటుంది. మీ మీ క్రైస్తవ యవ్వనస్తులకు, ఆయా క్రైస్తవ సమాజాల వారికి మరి ముఖ్యంగా 12వ తరగతి లేదా కళాశాల విద్య పూర్తి చేసుకున్న వారికి ఈ దర్శనం గురించి తెలియజేయండి. మేం నిర్వహించబోతున్న కూడికలకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించండి. తద్వారా వారు అనేక విషయాలు నేర్చుకుని దైవ పరిచర్యలో భాగస్వాములు కాగలరు. మరిన్ని వివరాలు కొరకు మమ్మల్ని సంప్రదించగలరు.

## మరి ముఖ్యంగా ఈ క్రింది విషయాల కొరకు ప్రార్థించగలరు

- క్రైస్తవ యవ్వనస్థులు స్పష్టమైన దైవిక పిలుపు, దర్శనాన్నీ కలిగి ఉండుటకు
- నశించిపోతున్న ఆత్మల రక్షణ పట్ల లోతైన భారాన్ని కలిగి ఉండుటకు.
- పరిచర్య పట్ల నిబద్ధత కలిగి ఉన్న యవ్వనస్తులను ఆటంకపరుస్తున్న అనేక అంశాలు వారికి దూరమవుటకు.
- క్రైస్తవులైన తల్లిదండ్రులు తమ బిడ్డల్ని దైవపరిచర్య కై సమర్పించుటకు.
- ఎంతో కీలకమైన, ముఖ్యమైన ఈ దర్శన నెరవేర్పు కొరకై మనమందరం ప్రభావపూర్వకంగా కలిసి పనిచేద్దాం.

– రెవ డానియల్ థామస్, తమిళనాడు-పాండి మొబిలైజేషన్ కార్యదర్శి

# మందిర ప్రతిష్టలు



దేవుని మహా కృపతో, అస్సాం రాష్ట్రంలో పరిచర్య చేస్తున్న మిషనరీలను కలిసి, వారికై ప్రార్థించి, వారిని ప్రోత్సహించేందుకై 13 మంది బృందం అస్సాం వెళ్లింది. 2024 సెప్టెంబర్ 15వ తారీఖున శ్రీ జాన్ ధనరాజ్, శ్రీమతి అమృత రోస్లిన్ మరి యు వారి పిల్లల కుటుంబాలైన శ్రీమతి కారుణ్య రాయల్, శ్రీమతి ఎమిమా జూలియన్ గార్ల కుటుంబాలు ఈ మందిర నిర్మాణానికి దాతృత్వం వహించారు. దైవ మహిమార్థం ప్రతిష్టించబడిన ఈ మందిర ప్రతిష్టాపనా కార్యక్రమానికి వీరు మధురై నుండి రోకుట్ కోక్ అనే జోనై మిషన్ ఫీల్డుకి వచ్చారు. అక్కడి విశ్వాసి రాకేష్ పెగు గారు ఈ మందిర నిర్మాణం కోసం తన స్థలాన్ని ఎంతో భక్తితో ఉదారంగా ఇచ్చారు. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి 80 మందికి పైగా హాజరై దేవుని మహిమపరిచారు. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమ నిర్వహణను స్థానిక మిషనరీలే దగ్గరుండి చూసుకున్నారు.

**– శ్రీ ఇస్సాక్ ధనసింగ్,**

మొబిలైజేషన్ మిషన్ కార్యదర్శి, మధురై



దేవుని కృపలో, 2024 అక్టోబర్ 6వ తారీఖున ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర పతల్‌గావ్ మిషన్ ఫీల్డ్‌లోని భాగనాతఘర్ గ్రామంలో ఎఫ్ఎంపిబి చెందిన క్రొత్త ట్రినిటి చర్చిని శ్రీ బాల మురుగన్ గారు దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ఈ మందిరాన్ని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్న శ్రీ కిషోర్ మాసిలామణి గారి తరపున వారి కుటుంబీకులు నిర్మింపచేశారు. ఈ మందిరం, శ్రీ కిషోర్ మాసిలామణి గారి ద్వారా ప్రారం భించబడింది. శ్రీమతి కిషోర్ గారి తండ్రిగారైన శ్రీ అర్పసింగ్ సాల్మన్ గారు చెన్నై నుండి వచ్చి ఈ మందిర శంకుస్థాపన ప్రార్థనలో పాల్గొన్నారు. దేవుని మహిమపరచడానికి విచ్చేసిన విశ్వాసులతో ఈ మందిరం నిండిపోయింది. దేవునికే మహిమ కలుగును గాక!

**– శ్రీ.యం. యోగరాజు మొబిలైజేషన్ కార్యదర్శి,**

అంబత్తూరు

# Great men of God


***Have you bought these books?***



# NOW FOR SALE!

**Friends missionary prayer band publication**

To know and to analyse the challenges faced by the Churches today, buy this new publication and be blessed.



**VOLUME 1**

It is the compilation of biographies of 50 Foreign missionaries who went around the world spreading the Gospel.

**VOLUME 2**


It is the compilation of the biographies of 79 of our senior missionaries who had successfully completed their race in the ministry of FMPB and their race on this earth.

To know **the milestones of FMPB** our edition called Harvest is plentiful is available with us.



# PLENTIFUL HARVEST

## 50 years of FMPB history in nutshell




- A good hand book, highlighting the mile stones events of God's faithfulness in the History of Missions in India through FMPB in the 21st century.
- It's about the origin of FMPB, its founding leaders and members, Church growth in India and so on.
- It's a rare compilation consisting of 160 pages, to be proudly owned by all the mission minded Christians as a treasure.
- Glorify God and be blessed by reading this book about the mighty deeds of God in the History of Missions in India.
- Donation Rs. 30/- only [Only limited copies are available].



# ఖుంజన్ సంఘ చరిత్ర

**హనుమాన్ ఘర్ ఫీల్డు**
**రాజస్థాన్ ప్రాంతం**
**ప్రారంభం నుండి**
**2019 ఆగస్టు వరకు**

**రచయిత**
**శ్రీమతి ఆగ్నెస్ ఎడ్వర్డ్**

1974 అక్టోబర్ 24 వ తారీఖున పథనిర్దేశక మిషనరీలైన శ్రీ ఐ గెర్షోమ్, శ్రీ జిమ్సన్, శ్రీ దురై రాజ్ గార్ల కుటుంబాల ద్వారా హనుమాన్‌ఘర్ మిషన్ ఫీల్డు పరిచర్యకై ప్రారం భించబడింది. వీరికి ఖుంజన్ గ్రామంలో ఉన్న కొన్ని పరిచయాల ద్వారా ఈ పరిచర్య ప్రారంభమైనప్పటికీ, ఆ పరిచయస్థులు అప్పటికి క్రీస్తుని అంగీకరించలేదు. 1980 ఏప్రిల్ 13వ తారీఖున శ్రీమతి లీలా క్రిస్టోఫర్ గారు, 1990 జూన్ 7వ తారీఖున శ్రీ ఎడ్వర్డ్ జ్ఞానముత్తు గార్లు హనుమాన్‌ఘర్ నేలలో గోధుమ గింజలై మృతి చెందిన తర్వాత 1994లో శ్రీ రాబర్ట్ విలియం, శ్రీ జాన్సన్ తమిళ్ సెల్వన్ గార్ల ద్వారా దేవుడు ఖుంజన్ గ్రామ పరిచర్యను ఆశీర్వదించారు. జీసస్ సినిమా ప్రదర్శన ద్వారా ఈ గ్రామంలోని అనేకుల హృదయాలు క్రీస్తు ప్రేమతో తెరవబడ్డాయి.

1994 మార్చి హనుమాన్‌ఘర్ ప్రార్థనా నివేదికలో అప్పటి మిషనరీలు ఇలా వ్రాశారు: "ఖుంజన్ గ్రామంలో జీసస్ సినిమా ప్రదర్శనకై సిద్ధపాటు కార్యక్రమాలు జరుగుతూ ఉండగా, ఒక వ్యక్తి మా వద్దకు వచ్చి ఆ సినిమాను ప్రదర్శించవద్దని గొడవ చేశాడు. అయితే అతడు కొద్ది నిమిషాల తర్వాత అక్కడి నుండి వెళ్లిపోయాడు ఆ తరువాత ఎటువంటి అవాంతరాలు లేకుండానే జీసస్ సినిమా ప్రదర్శించబడింది".

పరిచర్య ప్రారంభంలో రాయ్ సిక్కులు సువార్తను అంగీకరించారు. మొదట మన మిషనరీలు శ్రీమతి అక్కోబాయి అనే ఖుంజన్ గ్రామస్తురాలిని కలుసుకున్నారు. ఆమె వారికి శ్రీ కాశ్మీర్ సింగ్ గారి కుటుంబాన్ని పరిచయం చేసింది. శ్రీ కాశ్మీర్ సింగ్ గారి కుటుంబం పంజాబ్ రాష్ట్రంలోఉంటున్నప్పుడు యేసుక్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆయన, తమ బంధుమిత్రులు కొంతమందిని మనవారికి పరిచయం చేశారు. 1994 మే నెలలో వారి ఇంటి వద్దనే జీసస్ సినిమా ప్రదర్శించబడింది. 1994 ఏప్రిల్ నెలలో శ్రీ రాబర్ట్ విలియం గారి కుటుంబం బదిలీపై వెళ్లడంతో, శ్రీ జాన్సన్ తమిళ్ సెల్వన్ గారి కుటుంబంతో కలసి, శ్రీ బ్లైట్ జయకుమార్ గారి కుటుంబం 1994 జూన్ 3వ తారీఖున హనుమాన్‌ఘర్ పరిచర్యకై రావడం జరిగింది.

ఖుంజన్ గ్రామస్తురాలైన శ్రీమతి అక్కోబాయి గారి కుమారుడైన శ్రీ మహేందర్ సింగ్, మద్యపాన బానిసయై, ప్రతినెలా సుమారు 2000 రూపాయలు అందుకు ఖర్చు పెట్టేవాడు. అనేక ప్రార్థనల తర్వాత, అతను మద్యపానాన్ని స్వీకరిస్తే వాంతులు చేసుకునేవాడు. దానితో అతను మద్యపానాన్ని వీడి, యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించాడు. శ్రీ కాశ్మీర్ సింగ్, శ్రీమతి అక్కోబాయి గార్ల ఇంటి వద్ద తరచుగా రాత్రి ప్రార్థనా కూడికలు

నిర్వహించబడేవి. శ్రీ ప్రేమ్ సింగ్ అనే మరో ఖుంజన్ గ్రామస్తుడు అతని కుటుంబం కూడా జీసస్ సినిమాను చూసి యేసుక్రీస్తుని అంగీకరించింది. వారి కుమారుడైన శ్రీ జంగీర్ సింగ్ గారు తమ కుటుంబం ఏవిధంగా యేసుక్రీస్తుని అంగీకరించిందో తన స్వంత మాటలలో తెలియజేస్తున్నాడు:



"మా తండ్రి గారైన శ్రీ ప్రేమ్ సింగ్ గారు పంజాబ్లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లడం జరిగింది. మా బంధువు అప్పటికే విశ్వాసిగా ఉన్నారు. ఒకరోజు అమన్ అనే బాలుడికి పాము కరించింది. మా బంధువైన చాంద్ సింగ్ గారు ఆ బాబు కొరకు ప్రార్థించగా అతను స్వస్థత పొందాడు. యేసుక్రీస్తు శక్తి గురించి తెలుసుకున్న మా తండ్రిగారు ఎంతో ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత ఆయన కూడా యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచడం ప్రారంభించారు. ఆయన ఇంటికి వచ్చి ఈ సంగతి గురించి మా అందరికీ తెలియజేశారు. మా చెల్లి పరంజిత్ ఎప్పుడూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది. మా తండ్రిగారు ఆమెను అనేకమంది మాంత్రికులు యొద్దకు మరియు ఇతరులు సిఫారసు చేసిన ఏ ప్రదేశానికైనా తీసుకువెళ్తూ ఉండేవారు. అయినా ఆమెకు స్వస్థత చేకూరలేదు. ఒకసారి శ్రీ జాన్సన్ (జాన్సన్ తమిళ్ సెల్వన్ గారు) మా గ్రామానికి రావడం జరిగింది. ఆయన మా గ్రామంలో రెండు మూడు సార్లు జీసస్ సినిమాని ప్రదర్శించడం జరిగింది. మేము ఆ సినిమాను చూసాము మరియు ఆ సినిమా ఎక్కడ ప్రదర్శించబడుతున్నా అక్కడికి వెళ్లి చూసేవాళ్ళం. ఆ సినిమాను చూడడం ద్వారా మేము ప్రభువు గురించి అనేక విషయాలుతెలుసుకున్నాం. పాస్టర్ జాన్సన్ గారు మా నాన్నగారికి యేసుక్రీస్తు గురించి తరచుగా చెబుతూ ఉండేవారు. అప్పుడు ఆయన మా చెల్లికి స్వస్థత కలిగితే మేమందరం తప్పకుండా క్రీస్తుని అంగీకరిస్తామని తెలియజేశారు. అప్పుడు జాన్సన్ గారు మా చెల్లి కోసం కొద్ది నూనె, నీటితో ప్రార్థించి దాన్ని మా చెల్లికి పూయమని తెలియజేశారు, దానితో మా చెల్లి స్వస్థత పొందింది. మేము, ఎప్పుడు ఏ కష్టాలబారిన పడినా దేవుడు మాకు సహాయం చేస్తూ వచ్చారు. దానితో మేమందరం సంతోషంగా క్రీస్తుని అంగీకరించాం. 1994 జూలై 12 తారీఖున మా తండ్రిగారు మా తల్లిగారు సంఘంలో చేరారు" .

ఆ తరువాత,1995 ఆగస్టు 11వ తారీఖున శ్రీ ప్రేమ్ సింగ్ గారి ముగ్గురు పిల్లలూ సంఘంలో చేరారు. 1994 జూలై 12 వ తారీఖున 20 ఖుంజన్ గ్రామస్థులైన 20 మంది రాయ్ సిక్కులు క్రీస్తుని అంగీకరించారు. ఆ 20 మందిలో శ్రీమతి అక్కో బాయ్ గారు, వారి పిల్లలు- శ్రీ కాశ్మీర్ సింగ్ గారి కుటుంబం, శ్రీ గోపాల్ సింగ్ గారి కుటుంబం, శ్రీ ప్రేమ్ సింగ్ గారి కుటుంబాలు కూడా ఉన్నాయి. 1994 జులై నెలలో శ్రీ ప్రేమ్ సింగ్ గారి ఇంటి వద్ద శ్రీ బ్రైట్ జయకుమార్ గారు, శ్రీ జాన్సన్ తమిళ్ సెల్వన్ గార్లు ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆరాధనను ప్రారంభించారు. ప్రారంభించిన ఆ మొట్టమొదటి ఆరాధనకై 20 మంది వరకు హాజరయ్యారు.

### సంఘ ఎదుగుదల

ఖుంజన్ సంఘ విశ్వాసులు మధ్య అనేక అద్భుతాలు, విడుదలలు జరగడంతో, క్రమేపీ ఖుంజన్ సంఘం కూడా మెల్లగా, స్థిరంగా బలం పొందుతూ వృద్ధి చెందింది. 1995 జనవరి నెల ప్రార్థన నివేదికలో హనుమాన్ఘర్ గురించి శ్రీ బ్రైట్ జయ కుమార్ గారు ఇలా రాశారు: "ఖుంజన్ గ్రామస్తురాలైన శ్రీమతి శాంతి గారు దురాత్మ బారిన పడి ఉండగా, అనేకమంది విశ్వాసుల ప్రార్థించినప్పటికీ ఆమెకు విడుదల కలగకపోవడంతో, డిసెంబర్ 29వ తారీకు అర్ధరాత్రి 12:30 కు విశ్వాసులు మా ఇంటికి వచ్చి ప్రార్థించడానికై మమ్మల్ని పిలిచారు. వెంటనే మేము శ్రీమతి శాంతి గారి వద్దకు వచ్చి ప్రార్థించగా, దేవుడు ఆమెను దురాత్మ బారి నుండి విడుదల చేశారు".

1995 ఫిబ్రవరి ప్రార్థన నివేదిక నుండి: "సురేషియా గ్రామంలో మన విశ్వాసి శ్రీ కాలా సింగ్ గారికి పిల్లలు కలగడం లేదు. శ్రీమతి ధనోభాయ్ కాలా సింగ్ గారి కి అప్పటికే 8 గర్భస్రావాలయ్యాయి. 1994 జూలై 12 వ తారీఖున, ఆమె క్రీస్తును అంగీకరించి గర్భఫలంకై ప్రార్థించసాగింది. 1995 జనవరి 24వ తారీఖున దేవుడు ఆమెకు ఒక మగ బిడ్డను అనుగ్రహించారు. వారు ఆ బాలునికి శామ్యూల్ జేసువీర్ అని నామకరణం చేశారు. ఖుంజన్లో ఆరాధన 2 సంవత్సరాల పాటు అద్దె ఇంట్లోనే

కొనసాగింది. ఆ తరువాత 1996 నవంబర్ లో 30x50 అడుగుల విస్తీర్ణం గల స్థలంలో విశ్వాసులు ఒక పూరి గుడిసె ప్రార్థనా హాలుని నిర్మించారు. ఆ విధంగా ఆరాధన ఆ హాలుకు తరలించబడింది. ఖుంజన్ ఆరాధనకు- ఖుంజన్ తిబ్బి, సురేషియా గ్రామాలకు చెందిన విశ్వాసులు హాజరవుతారు.

**సంఘ పెద్ద శ్రీమతి నీలం గారి సాక్ష్యం.**



నా పేరు నీలం, నేను హనుమాన్‌ఘర్ జంక్షన్లోని గాంధీ నగర్ నివాసిని. మేము స్థానికంగా ఒక చిన్న కొట్టును నడుపుకుంటు ఉండేవారు. దాని నుండి మాకు ఎటువంటి లాభమూ వచ్చేది కాదు, దానితో మేము ఆర్థికంగా ఎంతో బాధపడుతూ ఉండేవాళ్ళం. మా షాపు యజమాని శ్రీ బాబు గారు, రేడియోలో వస్తున్న ఒక క్రైస్తవ కార్యక్రమం ఎంతో మానసిక ప్రశాంతతని కలిగిస్తోందని తెలియజేయడంతో, నేను కూడా ఆ కార్యక్రమాన్ని వినటం మొదలుపెట్టాను, నాకు కూడా మనశ్శాంతి లభించింది. మా బావగారి కుటుంబం అప్పటికే క్రీస్తుని అంగీకరించి ఉంది. వారి కుమారుడైన గిరీష్ నాకు యేసుక్రీస్తు గురించీ, ఖుంజన్ చర్చి గురించీ తెలిపాడు. నా భర్త, మా పెద్ద కుమారుడి చెడు వ్యసనాల గురించి తీవ్రమైన బాధ కలిగి ఉండేవాడు. మా పెద్ద కుమారుడు, నా భర్త మొదట సంఘంలో చేరారు. 2 నెలల తర్వాత నేనూ సంఘానికి రావడం ప్రారంభించాను. అప్పటికే నేను పసరుతిత్తి లో రాళ్లతో బాధపడుతూ ఉండేదాన్ని. పాస్టర్ జయకుమార్ (రెవ బైట్ జయ కుమార్ ) గారి ప్రార్థన ద్వారా నాకు ఎటువంటి ఆపరేషన్ లేకుండానే పసరుతిత్తి రాళ్ళ నుండి స్వస్థత లభించింది. మా కుటుంబంలో ఎదురైన ప్రతీ పరిస్థితిలో దేవుడు మాకు ఎంతో విశ్వాస్యతతో మమ్మల్ని నడిపిస్తూ ఉన్నారు. 4 సంవత్సరాల క్రితం నా భర్త చనిపోయినప్పటికీ మేము క్రీస్తులోనే స్థిరంగా నిలబడి ఉన్నాం. మా ఇంటి వద్ద నిర్వహిస్తున్న ప్రార్థనల ద్వారా మా ఇంటి ప్రక్కల ఉండేవారు, మరొక రెండు కుటుంబాల వారు క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించాయి. దేవునికి స్తోత్రం.

**బబ్రి ప్రజా సమూహానికి చెందిన శ్రీ క్రిషన్ సింగ్ గారి భార్య, శ్రీమతి రాజేంద్ర కౌర్ గారి సాక్ష్యం**



ఖుంజన్ గ్రామస్తురాలినైన నా పేరు రాజేంద్ర కౌర్. చిన్నప్పటి నుండి నేను నా సవతి తల్లి ద్వారా అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉండేదాన్ని. మా తండ్రిగారు రాజస్థాన్ రవాణా శాఖలో పనిచేస్తూ ఉండేవారు, ఆయన మరణంతో నాకు ఆ ఉద్యోగం వచ్చింది. రెండోసారి గర్భం ధరించిన నాకు ఒళ్లంతా ఏదో తెలియని చర్మ వ్యాధి సోకింది, నా ఒళ్లంతా గడ్డలు వచ్చాయి. మా ఇంటి వద్ద ఉండే శ్రీమతి కళావతి అనే విశ్వాసి నాకు క్రీస్తు గురించి తెలియజేయడంతో, నేను సంఘానికి రావడం ప్రారంభించాను. అక్కడి వారందరి ప్రార్థన ద్వారా నాకు స్వస్థత కలిగింది. దానితో 2013 జూన్ 23 వ తారీఖున పాస్టర్ అరుళ్ రాజ్ (శ్రీ అరుళ్ రాజ్ ఎబినేజర్) గారి ద్వారా బాప్తిస్మం పొంది, క్రీస్తుని నా సొంత రక్షకునిగా అంగీకరించాను. మా పెద్ద కుమారునికి తీవ్రమైన ఆస్తమా ఉండేది. దైవ కృప, ప్రార్థనల ద్వారా అతను కూడా స్వస్థత పొందాడు. దేవునికి స్తోత్రం.

**ఖుంజన్ గ్రామస్తురాలైనప్పటికీ అక్కడికి కొద్ది దూరంలో నివసిస్తున్న శ్రీమతి చిందెర్ కౌర్ గారి సాక్ష్యం.**



మా కుమారుడైన గురు బచ్చన్ మద్యపాన బానిసై, నన్ను నా కోడల్నీ నా భర్తను తీవ్రంగా కొడుతూ హింసించేవాడు. అతడు చెడు సహవాసాల కారణంగా జూదమాడుతూ

ఎంతో డబ్బు పోగొట్టుకునేవాడు. అతను సంపాదించిన ప్రతి పైసా మద్యపానం, జూదలకే వాడేవాడు. దానితో మా కుటుంబంలో శాంతి సమాధానాలు ఉండేవి కావు. మా ఇంటికి దగ్గరలోనే చర్చి ఉండటంతో, నేను నా కుటుంబంతో కలిసి వెళ్లి, క్రీస్తు పై విశ్వాసం ఉంచి అక్కడి ప్రార్థనల్లో పాల్గొనేదాన్ని. నా తర్వాత నా కోడలు కూడా చర్చికి రావడం ప్రారంభించింది. మేమిద్దరం, మా మనమలమూ 2015 సెప్టెంబర్ 30వ తారీఖున, యేసుక్రీస్తుని అంగీకరించాం. మా ప్రార్థన ద్వారా మా కుమారుడు గురుబచ్చన్‌లో దేవుడు మార్పు తీసుకొచ్చారు. అతను మద్యపాన బానిసత్వం నుండి క్రమంగా వైదొలగి మమ్మల్ని కొట్టడం కూడా ఆపేశాడు. అలాగే దేవుడు అతడ్ని చెడు సహవాసం, జూదం నుండి కూడా తప్పించారు. 2016 జనవరి 1వ తారీఖున గురు బచ్చన్ కూడా క్రీస్తును అంగీకరించాడు. దేవుడు మా ప్రార్థనలన్నిటికీ సమాధానమిస్తూ మా గృహాన్ని తన పరలోక శాంతి సమాధానాలతో నింపి వేశాడు. గతంలో మేము మట్టి గుడిసెలో ఉండేవారం. దేవుడు ఇప్పుడు ఒక పక్కా ఇంటిని నిర్మించుకోవడానికి కృప చూపాడు, అలాగే మాకు పాడిపశు సంపదని కూడా అనుగ్రహించారు. దేవునికి స్తోత్రం.

## సంఘం సమాజం

ఖుంజన్ సంఘానికి -జండావాలి, ఖేరువాలా, గాంధీనగర్ సురేషియా, మక్కాసర్, కోలా, కిషన్ పుర,అమర్ పుర,తిబ్బి,మసాని, మానక్సర్, నవన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ మరియు ఖుంజన్ గ్రామాలకు చెందిన విశ్వాసులు సభ్యులుగా ఉన్నారు. ఈ సంఘానికి వచ్చే సభ్యులు- రాయ్ సిఖ్ , మజ్బిసిఖ్ , జాట్ సంఖ్య,బబ్రి ,బనియా తెగలకు చెందినవారు.

## సంఘ స్థలం

1996 నవంబర్ నెలలో 35x50 చదరపు గజాల స్థలాన్ని, 15,600 రూపాయలతో కొని, అక్కడి ఒక పూరిగుడిసె చర్చిని నిర్మించడం జరిగింది. ఆ స్థలం చిన్నది కావడంతో ఆ తర్వాత దాన్ని అమ్మి, శ్రీ కాశ్మీర్ సింగ్-శ్రీమతి అక్కోబాయిల వద్ద నుండి 1998 ఫిబ్రవరి 23 తారీఖున 39 వేల రూపాయలకు మరొక స్థలాన్ని కొనడం జరిగింది. అక్కడ ఒక పక్కా చర్చిని నిర్మించడం జరిగింది. ఈ స్థలం, ముందువైపు 54 అడుగులు వెడల్పు వెనుకవైపు 56 అడుగులు వెడల్పు, పొడవు 87 అడుగులు ఉంటుంది.

## పూరిల్లు చర్చి

1996 అక్టోబర్ 31 వ తారీఖున ఈ పూరింటి చర్చి శంకుస్థాపన,ప్రార్థనతో నిర్వహించడం జరిగింది. ఖుంజన్ గ్రామవిశ్వాసులే ఈ పూరి గుడిసె ప్రార్థనా హాలును ఆరాధనకై నిర్మించారు. 1996 డిసెంబర్ 24 తారీఖున జరిగిన కృతజ్ఞతా కూడికలో రెవ. బ్రైట్ జయకుమార్ గారు దీనిని దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ప్రతీవారం ఈ ప్రార్థనా హాలులోనే ఆరాధన కార్యక్రమాలు నిర్వహించబడేవి.

## పక్కా చర్చి నిర్మాణం

కుంజన్లో నిర్మించబడిన ఈ పక్కా చర్చి పేరు సెయింట్ జాన్స్ సత్సంగ్ భవన్. రెవ బ్రైట్ జయకుమార్ గారు 1998 మార్చ్ 8వ తారీఖున దీనికి శంకుస్థాపన చేశారు. అప్పుడు నిర్వహించిన ప్రార్థన కూడికకు ఖుంజన్, తిబ్బి సురేషియా గ్రామాలకు చెందిన విశ్వాసులు హాజరయ్యారు. శంకుస్థాపన జరిగిన తర్వాత వచ్చిన వారందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ చర్చి విస్తీర్ణం 44x 22. 1999 మే 23 వ తారీఖున ఈ చర్చి దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. ఆ తర్వాత ఇక్కడ హనుమాన్‌ఘర్ పరిచర్య (1974-1999) రజతోత్సవ కూడిక కూడా నిర్వహించబడింది.

## సంఘ కార్యక్రమాలు ఇతర విషయాలు

ఖుంజన్ సంఘ కమిటీలో 8 మంది సభ్యులుగా ఉంటారు. శ్రీ జంగిర్ సింగ్ గారు సంఘ కార్యదర్శిగా, శ్రీమతి రాజేందర్ గారు కోశాధికారిగా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులను సంఘవిశ్వాసులే ఎన్నుకుంటారు. ఖుంజన్ సంఘవిశ్వాసులు- ప్రథమ పంటలను, దశమ భాగాలను, మొక్కుబడులను, కృతజ్ఞతా అర్పణలను,ఆరాధనా అర్పణలను దేవునికి సమర్పిస్తారు. ప్రతినెలా చర్చికి సుమారుగా 2800 రూపాయలు కానుకలుగా వస్తాయి.

## ప్రార్థన అంశాలు

1. హనుమాన్‌ఘర్ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న అనేకమంది స్వతంత్ర పాస్టర్లు, తప్పుడు బోధనలతో మన విశ్వాసులను దొంగిలించాలని చూస్తున్నారు.
2. క్రైస్తవ్యం గురించి ఉన్న తప్పుడు అభిప్రాయాలు తుడిచిపెట్టబడుటకు.
3. వివాహ సమస్యల కోసం
4. తమ తమ కుటుంబాలలో, సమాజంలో విశ్వాసులకు ఎదురవుతున్న అవరోధాలు తొలగిపోవుటకు.

# పథ నిర్దేశకులు



## ఆలిస్ బ్రౌర్

(1938 - 2024)

అమెరికా మిషనరీ ఆలిస్ బ్రౌర్ గారు అంబుర్‌లోని బేతెస్థ ఆసుపత్రిలో 60 సంవత్సరాల పాటు సుదీర్ఘ వైద్య పరిచర్య చేసి, ఆ ప్రాంతంలో కుష్టు, క్షయ, పోలియో వంటి వ్యాధులను తుద ముట్టించడంలో అవిరామ కృషి చేశారు. బ్రౌర్ గారు 87 ఏళ్ల వయస్సులో, 2024 సెప్టెంబర్ 30 గురువారం నాడు ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉన్న బేతెస్థ ఆసుపత్రి ప్రాంగణంలోని తన భవంతిలో వృద్ధాప్య రీత్యా పరలోక పిలుపు అందుకున్నారు.

1925 వ సంవత్సరంలో అమెరికా నుండి భారత దేశ పరిచర్యకై వచ్చిన రిచర్డ్ హెన్రీ బ్రౌర్ దంపతులకు నాల్గవ సంతానంగా 1938లో జన్మించారు ఆలిస్ బ్రౌర్ గారు. అమెరికా నుండి వచ్చి నాగర్ కోయిల్‌లో ఉన్న కోన్కార్డియా థియొలాజికల్ సెమినరీ (సిటిఎస్ఎన్) లో బోధనా పరిచర్య లో నిమగ్నమైన ఆ మిషనరీలకు పుట్టిన ఆలిస్, కూనూర్ మరియు ఊటీలలో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తరువాత వైద్య విద్య కై అమెరికా వెళ్లి వచ్చారు.

ఇండియన్ ఇవాంజెలికల్ లూథరన్ చర్చి (ఐఈఎల్‌సి) వారి ఆధ్వర్యంలో అంబూర్లో నిర్వహించబడుతున్న బేతేస్థ ఆసుపత్రి నందు వైద్య పరిచర్య చేయుటకై తిరిగి వచ్చిన ఆమెను ఆ ప్రాంత దారిద్ర్య సామాజిక అపరిశుభ్ర పరిస్థితులు, ఆ ప్రాంతపు వారి అతిహీన ఆరోగ్య పరిస్థితులు కలచి వేశాయి. అమెరికాలో ఉన్న మిస్సౌరీ సైనార్డ్ మిషనరీ సొసైటీ వారి ఉత్తర్వుల ప్రకారం ఆమె ప్రసూతి వైద్య నిపుణురాలిగా పరిచర్య చేయడం ప్రారంభించారు. 19868లో ఆ ఆసుపత్రిలో, ఆమె ప్రారంభించిన నిర్భాగ్య, అనారోగ వ్యాధిగ్రస్థుల సేవ మరియు క్రీస్తు సువార్త అదే ప్రాంగణంలో ఆమె మరణించే వరకూ కొనసాగింది.

ఆరు దశాబ్దాల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఆమె వైద్య పరిచర్య, అంబూరు చుట్టుపక్కల ఉన్న 60 గ్రామాల ప్రజల సాంఘిక సామాజిక జీవితాల

ను మార్చివేసింది. ఆ ప్రాంతంలో విశృంకలంగా – తట్టు, పొంగు, కోరింత దగ్గు, కలరా, మశూచి, పోలియో లతో బాధపడుతున్న ప్రజలకు ఆమె ఆశాదీపికగా నిలిచారు. భారతదేశంలో వ్యాధి నిరోధక కార్యక్రమాలు ప్రారంభించక మునుపే, అంబూరు, వనియంబడి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆమె వ్యాధినిరోధక కార్యక్రమాలను చేపడుతూ ఆ దిశగా పయనించిన వారిలో పథనిర్దేశకురాలిగా నిలిచారు.

అంబూరు చుట్టుపక్కల ప్రాంతాల వారు ఆమె కనబరుస్తున్న ప్రేమ, దయ జాలిని బట్టి ఆమెను, అంబూరు మదర్ థెరిస్సా, బ్రౌర్ అమ్మగారు, మిస్సియమ్మ అని ప్రేమగా పిలుచుకునేవారు. ఆమె వస్తున్న జీపును చూడగానే ఆ గ్రామాల్లో ఉన్న దురాత్మలు, అంటు రోగాలు పారిపోతాయని ఆయా గ్రామాల వారు నమ్మేవారు.

ఏమాత్రం శిక్షణ లేని మంత్రసానులు, నకిలీ వైద్యుల ద్వారా జరిగే ప్రసవ నిర్వహణ ద్వారా జరిగే ఆనర్ధాల ను ప్రచారం చేస్తూ, ఆమె ఆసుపత్రి ప్రసవాల ను ఎంతగానో ప్రోత్సహించారు. అంతేకాదు ఆమె నవజాత శిశువుల సంరక్షణ, ప్రసవానంతర ఆరోగ్య సంరక్షణలకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి నిరోధక మార్గాలను విలివిగా వివరించి ప్రోత్సహించేవారు. ఆమె తెలియజేస్తున్న ఈ అంశాల గురించి ఆయా సమాజాల వారు మొదటిలో ఏ మాత్రం నమ్మకపోయినా, 5 సంవత్సరాల్లోనే వారు మూఢనమ్మకాలను వదిలివేయడంతో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య గణణీయంగా పెరిగింది. ఈ వైద్య పరిచర్యలో ఆమెతో ఉన్న కొద్దిపాటి సుశిక్షుతులు, నిబద్ధత గల సిబ్బంది ఆమెకు ఎంతగానో సహాయ సహకారాలు అందించారు.

బ్రౌర్ గారి దయ, జాలి మనుష్యులను దాటి పశు పక్ష్యాదులకు సైతం విస్తరించాయి. ఒకసారి ఒక వ్యక్తి ఆమెకు ఒక నెమలి గుడ్డును అమ్మ జూపాడు. ఆమె దానిని కొని తన దగ్గర ఉన్న కోళ్ల గుడ్లలో ఉంచి పొదిగించి, దానికి ఇందుమతి అని పేరు పెట్టారు. అలాగే ఆమె, పెంపుడు కుక్కల బృందాన్ని పెంచి పోషించేవారు, వాటిలోని ప్రతీ దానికీ పేరు పెట్టి ప్రేమగా సాకేవారు.

1972-74 వరకు బ్రౌర్ గారితో కలిసి పని చేసిన ఎమ్లిన్ చంద్ర గారు, తన సంతాప ప్రకటనలో, "ఆమె ఎంతో అద్భుతమైన అందమైన దైవ ప్రేమా సహిత పరిచర్య చేస్తూ, బడుగు బలహీన చిన్నారులకు అంటు రోగాలతో చనిపోతున్న రోగులకు అద్భుతమైన పరిచర్య చేశారనీ, తన సొంత కుటుంబాన్ని వదిలి అంబుర్లో ఉన్న ప్రతీ వ్యక్తిని దత్తత చేసుకున్నారని అన్నారు.

లూథరన్ చర్చ్ మిస్సోరి సైనార్డ్ (ఎల్‌సిఎంఎస్) నుండి 75 సంవత్సరాల వయస్సులో ఆలిస్ గారు పదవీ విరమణ తీసుకున్నప్పటికీ ఆ సంస్థ వారి బేతెస్థ ఆసుపత్రిలో, పాక్షికంగా పరిచర్యను కొనసాగి స్తూనే ఉండేవారు. 2017 పడిపోయి చక్రాల కుర్చీకి పరిమితమైనప్పటికీ, ఆమె ఆసుపత్రిలో ఉండే నవజాత శిశువులకు వారి తల్లులకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఉండేవారు.

తన జీవితం ద్వారా, ప్రేమా విశ్వాసం సేవ లతో సమాజంపై చెరగని ముద్రవేసిన ఆమెను అంబూరు ప్రాంతవాసులు ఎన్నటెన్నటికీ జ్ఞాపకం చేసుకుంటూనే ఉంటారు.

# మిషనరీ ప్రతిష్టలు



2024 నవంబరు 3వ తారీఖున ఆదోని చర్చి నందు, పాస్టర్ డేవిడ్ రాజుగారు మన మిషనరీని దైవ మహిమార్థం ప్రతిష్ఠించారు. ప్రార్థన మరియు  ఇతర సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన ఈ సంఘం వారిని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.



2025 జనవరి 15వ తారీఖున హోప్ ఇవాంజెలికల్ చర్చి నందు మన మిషనరీని దైవ మహిమార్థం ప్రతిష్ఠించడం జరిగింది. మన మిషనరీకి ప్రార్థన, ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన ఈ చర్చి సభ్యులు, వారి నా-యకత్వాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.
మన మిషనరీలకు దాతృత్వం వహించడం
ఈ చర్చి వారికి ఇది రెండవసారి.




2025 జనవరి 19వ తారీఖున మన మిషనరీ ప్రతిష్టాపన కొరకు ముందుకు వచ్చిన  దిల్‌సుఖ్ నగర్ బాప్టిస్టు చర్చి సభ్యులు, కమిటీ వారు వారి పాస్టరు గార్లను బట్టి దేవుని స్తుతిస్తున్నాం. మన మిషనరీకి ప్రార్థన, ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన వీరందరూ దేవుని కృపకు పాత్రులు. దేవునికే మహిమ ఘనత కలుగును గాక.

**ఎఫ్ఎంపిబి కుటుంబం, సికింద్రాబాద్**

# 1 ఫిబ్రవరి

శనివారం

**పుట్టిన రోజు**

బెంజమిన్ జ్యోతి, ఆరోన్‌సింగ్ నర్జారీ, ఎం. శంకర్, శ్రీమతి కాంతి దేవి శివశంకర్

## జమ్మూ

### సాంబ

#### అయ్యనార్ డేవిడ్ & మన్‌ప్రీత్ కౌర్

3 గ్రామాలలో 750 మంది సువార్త విన్నారు. 15 కొత్త నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎస్తేర్‌కు కీమోథెరపీ విజయవంతంగా నిర్వహించబడింది. పంజ్తాలా మరియు రాయ్‌పూర్ గ్రామానికి చెందిన కొత్త కుటుంబాలు మరియు రాఖా గ్రామానికి వలస వచ్చినవారు సువార్త వినడానికి మంచి ఆసక్తిని కనబరుస్తున్నారు. కూటా గ్రామానికి చెందిన శివ కుమార్, రీటా, అను మరియు సోనియాలను దుష్టశక్తుల నుండి విముక్తి చేయబడ్డారు. బైబిల్ అధ్యయన సమూహాలు మరియు స్త్రీల ప్రార్థనా కూటాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న విశ్వాసులను బట్టి తమ గ్రామ ప్రజలకు సువార్తను పంచుకోవడంలో సహాయం చేస్తున్న కూటా మరియు చక్‌మాంగా పెద్దలను బట్టి.

సాంబా జిల్లాలోని హీరానగర్, గగ్వాల్, పొంగ్వాల్, రాజ్‌పురా మరియు సమీప గ్రామాలలో సువార్తకు మంచి స్పందన కోసం. మహాషా,రాజ్‌పుత్ మరియు రామదాసి ప్రజా సమూహాలు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాలి. కూటా గ్రామంలో ఆదివారం ఆరాధనను ఆపడానికి ప్రయత్నించే మరియు సాంబా ప్రాంతంలోని పరిచర్యను వ్యతిరేకించే వ్యక్తుల కోసం. పంజ్తుల గ్రామం యొక్క కొత్త పరిచయాలు క్రైస్తవ విశ్వాసంలో పెరగడానికి. దుష్టాత్మల నుండి సోనియాకు విముక్తి మరియు వైద్యం కోసం. పుట్టుకతో మూగగా ఉన్న కాంచన్ కొరకు. గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి మనల్ని అనుమతించడానికి గ్రామ పెద్దల హృదయాన్ని ప్రభువు కదిలించునట్లు.

### ఆర్.ఎస్. పురా

#### లుంజలాల్ పాట & మేరీ నెంగ్నీకిమ్ ఖోంగ్సాయ్

జిందాల్ గ్రామంలో ఆదివారం ఆరాధన నిర్వహించడానికి తన ఇంటిని తెరిచిన బాబి కుమార్‌ను బట్టి. ప్రభువును అంగీకరించిన జిందాల్ గ్రామంలోని 4 కుటుంబాలు మరియు సక్రాణి గ్రామంలోని 1 కుటుంబాన్ని బట్టి. అకర్సాక్ మరియు కులియన్ గ్రామాలలో నిర్వహించిన క్రిస్మస్ కారల్ ద్వారా అనేకులకు సువార్త ప్రకటించబడింది.

చర్చిని నిర్మించడానికి ఆర్ఎస్ పురం గ్రామం నుండి తగిన సహకారం కొరకు. విశ్వాసంలో వెనక్కి తగ్గి మళ్ళీ వచ్చిన ప్రసాద్, గాంధీ, సాహిల్, విజయ్, ప్రియా మరియు రఘాను ఆత్మీయం ఎదుగుదల కొరకు. నోహ్, రియా, ధను, శోబా, రామ్ మరియు సునీత సాక్ష్యజీవితం కొరకు. కుటుంబంలో శాంతి లోపం కారణంగా చర్చి సేవకు హాజరుకావడం మానేసిన తాలూకా గ్రామానికి చెందిన జగదేష్‌భాయ్ కుటుంబానికి దేవుడు శాంతిని ప్రసాదించాలని మరియు వారందరూ క్రమం తప్పకుండా చర్చికి వచ్చునట్లు.

# 2 ఫిబ్రవరి

ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి వసంతరాణి జార్జ్, శ్రీమతి రోషిలా మోచహరి, శ్రీమతి జాయ్సి శోభన పాన్ అగస్టిన్, ఆర్. మార్కస్ మాల్టో, శ్రీమతి మణిని బెబర్త అస్తబన్, ఎస్. జోసఫ్ కిరుబాకరన్

## హిమాచల్

### రాంపూర్

#### డా జపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవ్రుంగ్

4 గ్రామాలలో నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమం సజావుగా సాగింది మరియు కార్యక్రమానికి విఘాతం కలిగించడానికి కొంతమది ప్లాన్ చేసినప్పటికీ హాజరైన వారికి ఆశీర్వాదంగా జరిగింది. రాత్రి సమావేశాలు, గాస్పెల్ ఫిల్మ్ షోలు మరియు ఔట్‌రీచ్‌ల ద్వారా 11 గ్రామాలలో 803 మంది సువార్తను విన్నారు. ముగ్గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. తక్లెక్ చర్చి యజమాని శ్యామీ దేవికి కంటి ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. మా సువార్తికుడు కుమ్‌దాస్ ఛాతీ నొప్పి నుండి క్రమంగా కోల ుకుంటున్నారు. 5 సమ్మేళనాలకు నిర్వహించిన బైబిల్ క్విజ్ మంచిగా జరిగింది.

కసహపత్ విశ్వాసులను తప్పుదారి పట్టిస్తున్న ఛతీ దేవి మరియు భర్త చేత్రం కోసం, వారి చెడు చర్యలకు పశ్చాత్తాపం చెందునట్లు. కాషాపత్‌లో చర్చి నిర్మాణానికి సంబంధిత అధికారుల నుండి అనుమతి కొరకు. భావదీప్, తేజ్‌రాజ్ మరియు రతన్ మద్యవ్యసనం నుండి విముక్తి పొందడం కోసం. సంతోష్ మరియు మీనారాం వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు. యువత తమ కుటుంబం మరియు చర్చి యొక్క క్రమశిక్షణకు లోబడడానికి. సువార్తికులుగా సేవ చేయడానికి నిబద్ధత గల వాలంటీర్ల కొరకు ఇప్పటికే ఉన్న మన సువార్తికులు పరిచర్యలో నమ్మకంగా మరి యు వినయంగా ఉండటానికి.

### కర్సోగ్

#### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

బసంత్‌పూర్, పల్యాడ్ గ్రామాల్లో క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించగా దాదాపు 30 మంది హాజరయ్యారు మరియు వారిలో 8 మంది తమ క్రీస్తునంగీకరించారు. పల్యాడ్ గ్రామంలో సుమారు 5 మంది క్రీస్తును తమ జీవితాల్లో అంగీకరించారు. క్రిస్మస్ ముందు 2 రోజులు భారీ వర్షాలు ఉన్నాయి, కానీ క్రిస్మస్ రోజున ప్రభువు చాలా అనుకూలమైన వాతావరణాన్ని అందించాడు. 4 వ దశ క్యాన్సర్‌తో బాధపడుతున్న నానక్ చంద్‌కు జీవించడానికి ఒక నెల మాత్రమే సమయం ఇవ్వబడింది, కానీ ప్రార్థనలతో అతను 4 నెలలు దాటాడు.

కిడ్నీలో రాళ్లను తొలగించే శస్త్రచికిత్స తర్వాత అంజు దేవి బాగా కోలుకోవాలని. బసంత్‌పూర్‌కు చెందిన విశ్వాసం నుండి వైదొలగిన మీరా పశ్చాత్తాపం చెంది ప్రభువు వైపు తిరగడం కోసం. మిషనరీ కుమార్తె ఏంజెల్‌కు గ్రేస్ అకాడమీ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు. ఈ ప్రాంత ప్రజలు బయటి వ్యక్తిని అంగీకరించనందున దేవుడు స్థానిక సువార్తికుని కొరకు. పరిచర్యలో మిషనరీలకు దేవుని సహాయం కొరకు.

# 3 ఫిబ్రవరి

సోమవారం

## పుట్టిన రోజు

శ్రీమతి మురుగమ్మల్ ఎస్తేర్ ఆల్బర్ట్ ప్రభాకరన్

## అన్నీ

### జిన్ సామ్ చింగ్ & హెూయిహ్కామ్

ప్రభువు దయతో క్రిస్మస్ వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగగా 250 మంది సువార్త విన్నారు. రోడ్డు ప్రమాదం నుండి ప్రభువు మిషనరీని అద్భుతంగా రక్షించాడు. మమత మరియు ప్రేమ ఆరాధనకు కొత్తగా వచ్చారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా మా క్రిస్మస్ కార్యక్రమాలను నిర్వహించడానికి మాకు అనుమతి ఇచ్చిన సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌ను బట్టి. డిప్రెషన్‌తో బాధపడుతున్న మనీష్ మందులు మరియు ప్రార్థన ద్వారా వైద్యం పొందాడు.

వినీత రక్తస్రావ అనారోగ్యం నుండి కోలుకోవాలని. కొత్తగా పరిచయమైన మమత మరియు విజయ్ కుటుంబ సమస్యలు పరిష్కరించబడాలి. మమత కూతురు మాన్వి కళ్లకు వైద్యం కొరకు. బండల్ ప్రాంతంలో జరిగిన ఊహించని అనేక మరణాలు నిలిచిపోయాయి మరియు ప్రజలు క్రీస్తుపై నిరీక్షణను పొందారు. ప్రేమాదేవికి సంతానం కలగాలని. షైమ్‌లాల్, మోన్‌లాల్, పైరాలాల్, దేవ్ మణి మరియు శివరామ్ కుటుంబాలు ప్రభువు వైపు వైపు తిరిగి రావాలని.

## రోహ్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

క్రిస్మస్ వేడుకలను 5 నవేమ్మళనాలలో నిర్వహించారు. జీప్ టీమ్ మినిస్ట్రీ ద్వారా 12 కొత్త గ్రామాలలో సువార్త పరిచర్య జరిగింది. కిడ్నీ వ్యాధికి డయాలసిస్ చేయించుకోవాలని సలహా ఇచ్చిన డైలాన్ దేవి ఆమె ప్రార్థనల కారణంగా డయాలసిస్ చేయించుకోకుండానే వైద్యం పొందారు. రోషా లాల్ ప్రార్థన ద్వారా పొందిన వైద్యం కారణంగా కర్ర సహాయం లేకుండా నడవగలిగాడు. బైక్ ప్రమాదం నుండి రంజీష్ రక్షించబడ్డాడు. 75 ఏళ్ల నార్మి అనారోగ్యం నుండి అద్భుతంగా స్వస్థత పొందారు మరియు ఇప్పుడు వారి కుటుంబం యేసును విశ్వసించడం ప్రారంభించింది.

ఆకాన్స మరియు కల్పన దుష్టాత్మల నుండి విముక్తి పొందాలని. న్యారూ రామ్ కడుపులో కణితి వైద్యం పొందేందుకు. కిష్ణు, జగ్రా, అరకోట్, ధార, సత్రా సరాజ్ మరియు దేవ్లి గ్రామాలలో సువార్త తెరిచిన తలుపుల కోసం. సాతాను బానిసత్వంలో ఉన్న ఒక చిన్న పిల్లవాడు సందీప్ మరియు అతని కుటుంబం సువార్తను విన్న తర్వాత, విముక్తి పొందడం కోసం. దల్గోవాన్ గ్రామంలో భుందా మేళాను జరుపుకునే రోహ్రు ప్రజల కోసం, ప్రతి కుటుంబం మూఢ ఆచారాల కోసం చాలా డబ్బు పెట్టుబడి పెడుతుంది, సత్యాన్ని కనుగొని, జీవించే ప్రభువుకు వారి మార్గాన్ని కనుగొనండి.

# 4
## ఫిబ్రవరి
మంగళవారం

**పుట్టిన రోజు**

జెబకుమార్ పెరియసామి

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ & సంగీత జెసింత

ఈ ఫీల్డ్‌పై ఇంతవరకు దేవుని దయ మరియు ఆశీర్వాదాన్ని బట్టి. భరణు మరియు భంగల్‌లో క్రిస్మస్ ఆరాధన నిర్వహించబడింది మరియు కొంతమంది కొత్త వ్యక్తులు సమావేశానికి హాజరయ్యారు. క్రిస్మస్ ఆరాధనకు హాజరైన విశ్వాసులు ఆదివారం ఆరాధన కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరవుతారని హామీ ఇచ్చారు. కుప్వి ప్రాంతంలో జరుగున్న ఔట్‌రీచ్ మినిస్ట్రీని బట్టి, దాని ద్వారా కొత్త పరిచయాలను పొందగలిగాము.

మన విశ్వాసులు వ్యతిరేకత మధ్య స్థిరంగా నిలబడటానికి మరియు ప్రభువు వారికి ధైర్యాన్ని ఇవ్వడానికి మరియు క్రమం తప్పకుండా చర్చికి హాజరు కావడానికి. భరుణు, బంగల్ మరియు అటల్ చర్చిల పునరుద్ధరణ మరియు పునరుద్ధరణ కోసం. విశ్వాసులు తప్పుడు సిద్ధాంతాలకు సంబంధించి మతవిశ్వాశాలలో పడకుండా ఉండేందుకు. విమ్లా మరియు పిప్లా సురక్షితమైన ప్రసవం కొరకు.

## థానేదార్

### జెబర్సన్ బి & గాయత్రి సి

8 గ్రామాల్లో క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించి పాటలు, పద్యాల ద్వారా క్రీస్తు జన్మదిన శుభవార్తను ప్రకటించారు. చలిని సైతం లెక్కచేయకుండా అనేకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు మరియు వారి విశ్వాసాన్ని ప్రకటించారు. కుమార్‌సైన్ రామ్ గ్రామానికి చెందిన మంజు బేకరీని తెరవడానికి దేవుడు సహాయం చేశాడు.

పునరుద్ధరించబడటానికి మరియు ప్రభువును అంగీకరించడానికి సువార్తతో కొత్తగా చేరిన ఝుల్దీ గ్రామం కొరకు. స్త్రీ జననేంద్రియ సమస్యను ఎదుర్కొని చాలా బలహీనంగా ఉన్న మంజు కొరకు. ప్రభువనంగీకరించిన కపిల్ కుటుంబం కొరకు. విబిఎస్ ఇక్కడ శీతాకాలంలో మాత్రమే నిర్వహించబడుతుంది. వేదిక, సౌకర్యాలు మరియు అందరి సహకారం కోసం.

## మృతులు పునరుత్థానం చేయబడ్డారు!

హర్యానాలోని జీవన్ నగర్ ఫీల్డ్ యొక్క ఉప కేంద్రమైన సంత్ నగర్‌లో డిసెంబర్ 21న జరగనున్న క్రిస్మస్ కార్యక్రమానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సాహబ్ ప్రాంగణంలో ఒక టెంట్ ఏర్పాటు చేయబడింది, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయబడ్డాయి మరియు వంట చేయడానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి. అయితే, డిసెంబర్ 20న, పొరుగువాడైన విశ్వాసి జోగందీర్ సింగ్ అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. తీవ్రమైన రక్తస్రావం కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారు, కానీ ఆయన మరణించారని అతని కుటుంబం నివేదించింది. షాక్‌కు గురై, హృదయ విదారకంగా, విశ్వాసులు మరియు మిషనరీలు ఒకచోట చేరి, విశ్వాసంతో కన్నీళ్లతో ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థనలు విన్నాడు మరియు వారి ఆశ్చర్యకరంగా జోగందీర్‌ను ప్రభువు తిరిగి బ్రతికించాడు. ఫలితంగా, దేవుని నామాన్ని మహిమపరుస్తూ, క్రిస్మస్ కార్యక్రమం గొప్ప వైభవం మరియు ఆనందంతో కొనసాగింది. హల్లెలూయా!

# 5 ఫిబ్రవరి

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

## పుట్టిన రోజు

శ్రీమతి అర్పుతం సెల్వి విజయ్, దైవనాయగం శామ్యుల్, శ్రీమతి అనుగమి ఎక్కా జహర్ సాయి

# పంజాబ్

## జైతో

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

తమ పాత జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తులో కొత్త జీవితాన్ని స్వీకరించిన ఇద్దరు వ్యక్తులు. సత్సంగ్, రిట్రీట్ మరియు ఔట్రీచ్ కార్యక్రమాల ద్వారా దాదాపు 1260 మంది సువార్తను విన్నారు. బజాఖానా, జైతో చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమానికి 540 మంది హాజరై ఆశీర్వదించబడ్డారు. సరోజ గుండెలో రంధ్రం నుండి అద్భుతమైన వైద్యం పొందింది. చెన్నై ప్రార్థన బృందం జైతో ఫీల్డ్‌ను సందర్శించడం ఒక ఉత్తేజకరమైన అనుభవం. అజీత్‌గిల్ మరియు బుర్జాత్రోడ్ కోసం వారు తమ వెనుకబాటుతనం గురించి పశ్చాత్తాపపడి, ప్రభువు వైపు తిరిగి వచ్చారు. రాజు, హర్ష్ సింగ్, హర్మ్మన్ సింగ్ మరియు లవ్‌ప్రీత్ సింగ్ కుటుంబాలు వారి విశ్వాసం యొక్క ఒప్పుకోలు కోసం సిద్ధమవుతున్నారు.

పరిచర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న బిక్కర్ సింగ్, కుల్జిందర్ సింగ్, మీను కౌర్, కరమ్‌జీత్ కౌర్, కేవల్ సింగ్, నరేష్ కుమార్ మరియు సంజయ కుమార్ కోసం. విశాల్ కుమార్ మరియు సురేందర్ సింగ్ దేవునికి నమ్మకంగా సేవ చేయడానికి. బజాఖన్నాలో ప్రార్థన గదిని పున:ప్రారంభించి ప్రార్థనలు కొనసాగునట్లు. ప్రమ్‌జీత్, రాజు, జస్వంత్ మరియు ప్రేమ్ మద్యవ్యసనం నుండి విముక్తి పొందడం కోసం. రాబోయే పరిచర్య కార్యక్రమాలు ఫలవంతం కావడానికి.

## మాన్సా

### దెబ్రతా బిస్వాస్ & మన్నా సింగ్

సత్సంగ్‌లు, జీసస్ ఫిల్మ్ షోలు, ఔట్‌రీచ్ మినిస్ట్రీ, స్త్రీలు మరియు పిల్లల సమావేశాల ద్వారా 1680 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. జున్హిర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాడు. చాలా కాలం తర్వాత నిక్కా సింగ్ కుటుంబం మొత్తం చర్చికి వచ్చారు. మాన్సాలో 4 చోట్ల క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించారు. మా చర్చి పెద్ద గుర్దీప్ సింగ్ కొడుకు నిశ్చితార్థంను బట్టి. 5 సంవత్సరాల విచారణ తర్వాత, మా చర్చి పెద్ద సుర్జీత్ సింగ్ కేసును అతనికి అనుకూలంగా గెలుచుకున్నాడు మరియు న్యాయం జరిగింది.

నంద్‌ఘర్, బజావాలా మరియు మాన్సా – కెంచియాలో నిర్వహించబడిన సత్సంగ్‌లు ఫలాలను అందజేయడానికి మరియు చాలా మంది ప్రజలు క్రీస్తును తమ జీవితాల్లోకి అంగీకరించడానికి. మధుమేహ వ్యాధితో మరణించిన జస్పాల్ సింగ్ కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. శారీరక వికలాంగురాలైన జెన్ని కౌర్, ఆమె బలహీనత కారణంగా ప్రభుత్వ ఉద్యోగానికి వెళ్లలేకపోయింది మరియు ఆమె భర్త విడాకుల నోటీసు కూడా ఇచ్చాడు. దేవుడు ఆమెను బాగుచేయునట్లు. క్రీస్తును అంగీకరించిన వారి విశ్వాసం పెరగడానికి. మన మిషనరీ మన్నా సింగ్ కొరకు.

# 6
# ఫిబ్రవరి

గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి పాట్రిషియా తమిళ్ సెల్వి కుమార్,

హమోం నెబ సింగ్

## అహ్మాద్‌ఘర్‌మండి

### కృపా రక్షణ & షెకీన

5 సత్సంగ్‌లు, 10 కారల్ సర్వీసెస్ మరియు 2 ఔట్‌రీచ్ మినిస్ట్రీల ద్వారా 1200 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. కమల్జీత్ కౌర్ మరియు జషన్ ఒక దశాబ్దానికి పైగా బాధ అనంతరం గాల్ బ్లాడర్ మరియు కిడ్నీలో రాళ్ల నుండి వైద్యం పొందారు. రోహిరా సమ్మేళనంలో మహిళా ప్రార్థన సెల్ నిర్వహిస్తున్నారు. మా క్రిస్మస్ కార్యక్రమం ద్వారా, 15 మంది విశ్వాసులు కాని వారి పిల్లలు క్రమం తప్పకుండా ఆదివారం సండేస్కూల్‌కు హాజరవుతున్నారు.

మా కమిటీ సభ్యుడు చోటిలాల్ అత్తగారు అనారోగ్యంతో 6 నెలలకు పైగా మంచంపై ఉన్నారు. దీర్ఘకాలంగా విశ్వాసుల మధ్య ఉన్న అసమ్మతి, చర్చికి హాజరయ్యేందుకు కొత్తగా వచ్చిన వారికి అడ్డంకిగా ఉంది. జందలి గ్రామంలో ఆరాధన బృందం ప్రారంభం కావాలి. ధలేర్‌లోని ఆరాధన బృందం క్రమం తప్పకుండా పనిచేయడానికి. మా చర్చి యువతకు తగిన జీవిత భాగస్వాములు కోసం.

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ సుమిత్ర బెన్

340 మంది వ్యక్తులు మొదటిసారిగా ప్రభువు వాక్యాన్ని విన్నారు. 18 గ్రామాల్లో ఫాలోఅప్ జరిగింది. 15 కొత్త నిబంధనలు మరియు 4 బైబిళ్లు పంపిణీ చేయబడ్డాయి. కొత్తగా ప్రారంభించిన ఆరాధన బృందాన్ని బట్టి. ధోరి గ్రామం మరియు అహ్మాదాబాద్ గ్రామంలో పెరుగుతున్న ఔట్రీచ్ పరిచర్యను బట్టి. 5 చోట్ల విశ్వాసుల రాత్రి సభలు నిర్వహించారు. ఛాతి నొప్పి నుండి గుల్సర్‌సింగ్‌కు, టిబి నుండి షోహిని, మద్యానికి బానిసైన మోనికా భర్త మరియు మానసిక అనారోగ్యం నుండి సుక్విందర్ కౌర్ పొందిన వైద్యాన్ని బట్టి.

సారోజ్ కిడ్నీ స్టోన్స్ మరియు కామెర్లు నుండి స్వస్థత పొందాలని. కుక్క కాటు నుండి శ్రీస్తి, కంటి వ్యాధి నుండి తనూ మరియు చెవి వ్యాధి నుండి బబ్లూ వైద్యం కొరకు. రేష్మ ఆమెకు చేసిన గర్భాశయ శస్త్రచికిత్స నుండి త్వరగా కోలుకునేట్లు. కోమల్ స్త్రీ జననేంద్రియ సమస్య నుండి కోలుకునేట్లు. సుక్విందర్ కౌర్ ల్యుకోరియాతో బాధపడుతున్నారు మరియు ఆమె కడుపులో ఉన్న తిత్తికి స్వస్థత చేకూరునట్లు. డ్రగ్ అవగాహన కార్యక్రమం మరియు వయోజన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం కావడానికి.

# 7 ఫిబ్రవరి

శుక్రవారం

**పుట్టిన రోజు**

దుర్గైసామి కె. ఫ్రాన్సిస్, ప్రశాంత్ మీసాల, శ్రీమతి పద్మావతి నారాయణ నాయక్, శ్రీమతి ధనపుష్పం అరుల్‌రాజ్, శ్రీమతి హెలెన్ మరియం అరవింద్

## నానక్‌మట్ట

### వి. రామసామి జెరోం & ఆంటోని రాజం

ఈ ఫీల్డ్‌లోని 8 గ్రామాల్లో క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించారు. 320 మంది పాల్గొని సువార్త విన్నారు. పచ్చెకాడ గ్రామానికి చెందిన లవ్‌జోత్ 7 సంవత్సరాలుగా డిప్రెషన్‌తో బాధపడుతూ మందులు వాడుతుండగా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు రామ్ ప్రవేశ్ మద్యాపానం వ్యసనం నుండి విముక్తి పొందాడు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న మా చర్చి పెద్ద సత్వీందర్ సింగ్ దైవిక స్వస్థతను పొందారు, తద్వారా అతను క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించగలిగాడు. విమల్‌కుమార్ ఆత్మహత్య ఆలోచనల నుండి విముక్తి పొందేందుకు దేవుని వాక్యం సహాయపడింది.

10 సంవత్సరాలకు పైగా దెయ్యాల దాడులతో బాధపడుతున్న పావన విముక్తి కొరకు. మానసిక రుగ్మతలతో బాధపడుతున్న సన్సయునేవేద గ్రామానికి చెందిన జింధర్, హర్దాస్‌పూర్ గ్రామానికి చెందిన శరవణన్ కొరకు. బాస్గర్‌కు చెందిన బాల్కర్‌సింగ్ మద్య వ్యసనం నుండి విముక్తి కొరకు. 70 ఏళ్ల విశ్వాసి తిర్లోక్‌సింగ్ శ్వాసకోశ సమస్యల నుండి వైద్యం కొరకు

# హర్యానా

## ఫతేహాబాద్

### డేవిడ్ & జెబ గ్రేస్

ఈ క్రిస్మస్ సీజన్లో దాదాపు 2300 మందికి సువార్త ప్రకటించబడింది. 3 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. క్రిస్మస్ గాస్పెల్ రోడ్ షో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించబడింది మరియు ఫతేబాద్‌లో సువార్త బోధించబడింది. 28 గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

పరిచర్య విస్తరణకై మా చర్చి పెద్దలు అనోజ్ కుమార్, ఆశారామ్, దేవిలాల్, విజయ్, సన్వార్ చంద్, రజినీ, సునీల్, భూప్, బాల్కర్ మరియు మన్‌ప్రీత్ శిక్షణ కోసం. పక్క పక్షవాతంతో బాధపడుతున్న శంసార్ చంద్ వైద్యం కోసం. అశోక్ నగర్ చర్చి భూమికి సంబంధించిన సర్వే నంబర్ పొందడానికి. డింగ్ మండి, పత్లీదబార్ మరియు దరియాపూర్ గ్రామాలలో విశ్వాసులు సువార్త పరిచర్యలో చొరవ కొరకు.

# 8
## ఫిబ్రవరి

శనివారం

### పుట్టిన రోజు

సెబి సెల్విన్ శ్యాం, శ్రీమతి గవిట్ సునితాబెన్ రాష్యభాయ్,

శ్రీమతి రేఖ చంపియా

## కలన్‌వాలి

### విజయ కుమార్ & జెబల

ఒక కొత్త గ్రామంలో సువార్త ప్రకటించబడింది మరియు ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తు ప్రభువును అంగీకరించారు. కలన్‌వాలి, ఉధాన్ మరియు అసర్ గ్రామాలలో జరిగిన క్రిస్మస్ కార్యక్రమాలలో సుమారు 1600 మంది పాల్గొన్నారు, అందులో 1250 మంది వ్యక్తులు మొదటిసారిగా యేసుక్రీస్తు జననం గురించి విన్నారు. బైబిల్ పోటీకి 40 మంది హాజరయ్యారు. దుప్పి గ్రామానికి చెందిన ధర్మేంద్ర ప్రార్థన ద్వారా మద్యపన వ్యవసనాన్ని విడిచిపెట్టాడు.

సువార్త విన్నవారు యేసుక్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించాలి. ఫిట్స్‌తో బాధపడుతున్న జలాలన గ్రామానికి చెందిన 22 ఏళ్ల నవదీప్ వైద్యం కోసం. ఈ సం॥ము జరగాల్సిన అన్ని పరిచర్యకార్యక్రమాల కొరకు. విశ్వాసులు సువార్త పరిచర్యలో చురుకుగా పాల్గొనేందుకు.

## రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

ఔట్రీచ్ పరిచర్య ద్వారా 6 గ్రామాలలో 700 మంది సువార్తను విన్నారు. 7గురు వ్యక్తులు క్రీస్తును తమ జీవితాల్లోకి అంగీకరించారు. దాదాపు 15 బైబిళ్లు మరియు 50 కొత్త నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. క్రిస్మస్ కార్యక్రమాలు 6 సభలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించబడ్డాయి. ఝుంఝుర్ గిరిజన గ్రామంలో సువార్త ద్వారాలు తెరువబడ్డాయి. ప్రేమిబాయి, రేష్మిబాయి, సంధ్య, రాజ్‌దీప్ మరియు నరేష్‌లకు దుష్టాత్మల నుండి విముక్తి లభించింది. నమీషా మరియు అరుణ ఇద్దరూ పిల్లలతో ఆశీర్వదించబడ్డారు.

ఫలాసియా మరియు గోగుండా ప్రాంతంలో పరిచర్య కోసం. 2025లో రాజస్థాన్ రాష్ట్రంలో గ్రామ పంచాయత్ ఎన్నికల కోసం. మన విశ్వాసులు కొందరిపై దుష్టాత్మల దాడులను ఎదుర్కొనేందుకు వారి విశ్వాసంలో బలంగా ఉండేందుకు. పక్షవాతంతో బాధపడుతున్న 3 ఏళ్ల ఇవాన్ కొరకు. అనేక మంది విశ్వాసులు తమ విశ్వాసం కోసం వేధింపుల కారణంగా వెనక్కి తగ్గకుండునట్లు. నలఫల మరియు చోటానాల సమ్మేళనాల కోసం.

## ఆవగింజంత చిన్న విశ్వాసం!

మహారాష్ట్రలోని సుర్గాణాలోని బల్సేర్తు గ్రామానికి చెందిన రోహిణి మానసిక వికలాంగురాలు. ఆమె కుటుంబం ఆమెను అనేక ఆసుపత్రులకు తీసుకెళ్లి అనేక పూజలు, ఆచారాలు ప్రయత్నించినా ఎటువంటి మెరుగుదల కనిపించలేదు. ఈ సందర్భంలో, ఆమె గ్రామంలోని విశ్వాసులు దేవుడు వారి జీవితాల్లో చేసిన మంచి పనుల గురించి వారికి సాక్ష్యమిచ్చారు మరియు సువార్తను ప్రకటించారు. దానిని నమ్మి, రోహిణిని చర్చికి తీసుకెళ్లి ప్రార్థన చేయడం ప్రారంభించారు. మూడు వారాల్లో, దేవుడు ఆమెకు పరిపూర్ణ ఆరోగ్యాన్ని అనుగ్రహించాడు. దేవుడు ఇచ్చిన అద్భుతమైన స్వస్థత ద్వారా, ఆమె కుటుంబం యేసుక్రీస్తును అంగీకరించి, తమ విశ్వాసాన్ని ప్రకటించింది మరియు దేవుని మహిమకు సాక్ష్యమిచ్చింది. దేవునికే మహిమ కలుగుగాక!

# 9
## ఫిబ్రవరి

ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి జెసింత జొన్నా రామముని ప్రసాద్, శ్రీమతి దీన
కుమారి బెబర్త ఆషాప్రాప్త,
శ్రీమతి ఎ. దుర్గా రూత్ మేరి శంకర్

## హనుమాన్ఘర్

### ముధవతు రాజు & భూక్య ఝాన్సీ

24 ప్రదేశాలలో నిర్వహించిన వివిధ క్రిస్మస్ కార్యక్రమాలకు కొత్తవారితో సహా 400 మంది హాజరయ్యారు. మంక్సర్ నుండి ఒక వ్యక్తి యేసుక్రీస్తుపై తన విశ్వాసాన్ని ఒప్పుకున్నాడు. పని నుండి వెళ్తుండగా ప్రమాదానికి గురైన ప్రమ్‌జీత్ సింగ్ రక్షింపబడ్డాడు. విపరీతమైన కడుపునొప్పి నుండి కుంజా గ్రామానికి చెందిన సునీత స్వస్థత పొందింది. సురేషా గ్రామానికి చెందిన గగన్ కౌర్‌కు బిడ్డ ఆశీర్వదించబడ్డారు.

గత రెండేళ్లుగా డిప్రెషన్‌తో బాధపడుతున్న జస్విందర్ కౌర్ స్వస్థత పొందాలని. కర్తేర్ సింగ్‌ను తన పరిస్థితుల నుండి విడుదల కొరకు. గత 6 నెలలుగా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న రేణుకౌర్ కొరకు. శ్యామ్ కౌర్ తన అప్పులను తీర్చడానికి, కరమ్‌జీత్ కౌర్ శరీరంలోని గడ్డలు క్యాన్సర్‌గా మారే అవకాశం ఉన్నందున ప్రభువు స్వస్థత కోసం.

## ఖేర్వారా

### కెనోజ్ స్టాన్లీ ఇన్బరాజ్ & చాందిని

పొగర గ్రామానికి చెందిన 5 కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాయి. బరుతి గ్రామానికి చెందిన రీటా కటారా సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందారు. 4 ఏళ్ల విక్కీ ప్రార్థనల ద్వారా తిరిగి మాట్లాడ గల్గుతున్నాడు. క్రైస్తవ విశ్వాసం కారణంగా గ్రామస్తులచే బహిష్కరించబడిన కాలాపూర్ గ్రామానికి చెందిన బాబు ఇప్పుడు తన గ్రామస్తులచే అంగీకరించబడ్డాడు. చూపు లోపంతో బాధపడుతున్న తమ్మమియా గ్రామానికి చెందిన లక్ష్మణ్ వైద్యం పొందాడు. 390 మంది వ్యక్తులు 9 గ్రామాలలో అందించబడిన సువార్తను విన్నారు మరియు వారిలో 15 మంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు.

హేమా బెన్‌కు దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు. కొడియాగున్ గ్రామానికి చెందిన కటారి అమర కోసం, అతని ఇల్లు మతవాదులచే ధ్వంసమైంది, ఓం ప్రకాష్ టిబి నుండి వైద్యం పొందేందుకు. అశోక్, ప్రకేష్, రమేష్, హితేష్, మంజు, హక్రా మరియు కవి బెన్‌లు మద్యపాన వ్యసనం నుండి విడుదల కొరకు. మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న కంచెన్‌కు కొరకు మరియు దృష్టి లోపంతో బాధపడుతున్న జ్యోతి కటారా కొరకు.

# 10 ఫిబ్రవరి

సోమవారం

**పుట్టిన రోజు**

ఎ. సొలోమోన్

## అజిత్‌గఢ్

### జైబీర్ సింగ్ & దేవి రాణి

3 గ్రామాలలో 650 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. అమర్‌సర్, ఖేరోటి, జగదీష్‌పురాలలో దాదాపు 300 కొత్త నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. మా క్రిస్మస్ కార్యక్రమాలను నిర్వహించడంలో విశ్వాసియైన సుబాష్ సహాయం చేసారు. తీవ్రమైన ఛాతీ నొప్పి నుండి విద్యకు వైద్యం అందింది. 3 సం॥రాల ప్రార్థనకు స్పందనగా ఆమె సోదరుడు క్రిస్మస్ కార్యక్రమానికి మొదటిసారి వచ్చారు.

3 కొత్త గ్రామాలలో సువార్త విన్న వారు యేసుపై విశ్వాసం ఉంచడానికి. ప్రశాంత్ రక్షణ కోసం. సందీప్‌కి మంచి ఉద్యోగం రావాలని, తగిన జీవిత భాగస్వామి దొరకాలని. కస్తూరిని శారీరకంగా వేధింపులకు గురిచేసిన ఆమె భర్త తన చెడు చర్యలకు పశ్చాత్తాపపడేందుకు మరియె ఆమెన చర్చికి హాజరుకాకుండా అడ్డుపడకుండునట్లు

## ఢిల్లీ

## పట్పార్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్ ప్రిస్సిల్లా

ఎయిడ్స్‌తో బాధపడుతున్న పిల్లలను కలవడానికి మరియు వారి కోసం క్రిస్మస్ కార్యక్రమాలను నిర్వహించడానికి మరియు వారికి బహుమతులు అందించడానికి మిషనరీలకు సహాయం చేసినందుకు. నోయిడేటర్‌లోని సూరజ్‌పూర్‌లోని సెక్టార్ 82 వంటి ప్రాంతాల్లో సువార్త ప్రకటించబడింది. ఈ కార్యక్రమానికి చాలా మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. మా కొత్త పరిచయం రాకేష్ తన హాస్టల్ నుండి 16 మంది విద్యార్థులను క్రిస్మస్ కార్యక్రమానికి తీసుకువచ్చాడు.

సూరజ్‌పూర్‌కు చెందిన మా కొత్త విశ్వాసి హిమాన్షు ఊపిరితిత్తుల క్యాన్సర్ నుండి స్వస్థత పొందాలని. కిడ్నీలు పనిచేయని యువతి ఊర్మిళ వైద్యం కోసం వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించుకుంటుంది. మా కొత్త పరిచయాలు రజని, శాంతివతి మరియు సావిత్రి కుటుంబాలు ప్రభువులో దృఢంగా ఉండేందుకు. మా శిక్షణకు హాజరైన 13 ఏళ్ల బాలిక జోతి కుటుంబానికి ప్రభువు ఓదార్పు కోసం.

## ఉత్తరప్రదేశ్

## బస్తీ

### జె శ్రీనివాసన్ & షీబా జి చంద్ర

క్రిస్మస్ కార్యక్రమాలు దేవపర్, బంగాడ్ మరియు బడేబన్‌లలో ఘనంగా జరిగాయి. మా విశ్వాసుల సహాయంతో మా చర్చికి రూఫింగ్ పని పూర్తయింది. మా ఫీల్డ్‌కి రెవ పొన్నుస్వామి ప్రోత్సాహకరమైన సందర్శన కోసం. మన విశ్వాసులు తమ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకుంటున్నారు.

నివారి గ్రామానికి చెందిన కాపురా తన విశ్వాసం కారణంగా ఇతర గ్రామస్తుల నుండి చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. బెల్బరియాకు చెందిన భగవాన్ దాస్ ఛాతీ నొప్పి నుండి వైద్యం పొందేందుకు. రాబోయే బిలీవర్స్ ఫ్యామిలీ గ్యాదరింగ్ మరియు సోల్ విన్నర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించబడునట్లు.

# 11 ఫిబ్రవరి

మంగళవారం

**పుట్టిన రోజు**

బినయ కుమార్ గురు, ఇబలెలె పమె

## ఘటంపూర్

### జంఖోలున్ తౌతాంగ్ & న్లైథియాంచింగ్ తౌతాంగ్

గత సంవత్సరం సాధ్యం కాని ఘటంపూర్ చర్చిలో ఈ సం॥ము క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఘటంపూర్ క్యాంపస్ను రెండేళ్ల తర్వాత మా విశ్వాసులు మరియు స్థానిక పోలీసుల సహాయంతో బాగా శుభ్రం చేసి, ఆరాధన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి . మా చర్చి పెద్ద సునీత అత్తమామలు చాలా సంవత్సరాల అవిశ్వాసం తర్వాత క్రీస్తును అంగీకరించారు. మరో 8 చోట్ల క్రిస్మస్, నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించారు.

ఘటంపూర్ చర్చిలో సాధారణ ఆదివారం ఆరాధన సేవలను పునప్రారంభించునట్లు. మన విశ్వాసుల బంధువులు మరియు క్రొత్త అన్వేషకులు క్రీస్తుయేసునందు రక్షింపబడే విశ్వాసమునకు నడిపించబడాలి. పరిచర్యను కొనసాగించడానికి స్థానిక పోలీసులు మరియు ప్రజల మద్దతు మరియు దేవుని జ్ఞానం కోసం. అనారోగ్యం మరియు పేదవారిపై దేవుని స్వస్థత మరియు విశ్వాసులకు హింసను అధిగమించడానికి ధైర్యం కోసం.

## భర్తన

### రాజన్ & జెబమలర్, జి. అజిత్ పాండియన్

ఒక వ్యక్తి యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. 9 చోట్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విరుంజ్మోహన్ కుమార్తె మరియు అతని అల్లుడు తిరిగి సమాధానపడ్డారు. దుర్గాదేవి స్త్రీ జననేంద్రియ సమస్య నుండి స్వస్థత పొందింది.

పైసోలి గ్రామంలో నిర్వహించనున్న క్రిస్మస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన వారు పోలీసులు ఇచ్చిన అనుమతి పత్రం చూసి ఉపసంహరించుకున్నారు. మోహనా చర్చిపై ఉన్న కేసులు సామరస్యపూర్వకంగా ముగిసి, ఆరాధనను మళ్లీ ప్రారంభించేందుకు. రమీలా గ్రామంలోని సపేరా కమ్యూనిటీకి చెందిన విబన్ భాయ్ కుటుంబం వారి విశ్వాసం కోసం గ్రామం నుండి వేరుగా ఉంచబడింది మరియు వారి ఇల్లు కూల్చివేయబడిన పరిస్థితుల్లో వారి విశ్వాసంలో దృఢంగా ఉండేందుకు దేవుడు సహాయం చేయునట్లు మరియు వ్యతిరేకత సమసిపోవునట్లు

## జలౌన్ (సిర్సకలర్)

### రాకేష్ రతీలాల్ గావిత్ & ఇర్గార్ రేష్మా మారుతి

ఇద్దరు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కాన్పూర్ గ్రామంలో 400 మందికి క్రిస్మస్ కారల్స్ నిర్వహించారు. క్రిస్మస్ సీజన్లో 3 గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. మంగ్రోల్ గ్రామంలో ఒక ఆరాధన బృందం ప్రారంభించబడింది. చాలా బాగా పనిచేస్తున్న రాంపుర సబ్ సెంటర్ను బట్టి.

దినేష్కి పెళ్లయి 15 ఏళ్లు, హేమలత పెళ్లై 4 ఏళ్లు పూర్తయింది, వీళ్ళు బిడ్డలతో ఆశీర్వదించబడునట్లు. శారీరకంగా వికలాంగుడైన ఒసామ్కు ఉద్యోగం సంపాదించి ఆర్థికంగా సహాయపడునట్లు. సువార్త విన్న బల్వీర్ కుమార్తె సానుకూలంగా స్పందించడం కోసం.

# 12
## ఫిబ్రవరి

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

**పుట్టిన రోజు**

రొంజయ్ నర్జారీ

# మధ్యప్రదేశ్

## ఖల్వా

### ఇస్సాక్ & రాజమణి సీత

కోర్కు పీపుల్ గ్రూప్ కోసం మూడు రోజుల పాటు మరియు కోవిడ్ తర్వాత మొదటిసారిగా నిర్వహించిన క్రిస్మస్ మేళాలో 300 మంది పాల్గొన్నారు. ఖవ్లా చర్చికి నెల నెలా వస్తున్న కొత్తవారిని బట్టి. రాథియా ప్రార్థనల ద్వారా చికున్‌గున్యా నుండి వైద్యం పొందింది. వివాహానంతరం విడివిడిగా జీవించిన సంగీత, అనిల్ ప్రార్థనల ద్వారా ఒకరికొకరు రాజీపడ్డారు. మిశ్రీ మిజీ దురాత్మబారి నుండి విముక్తి పొందాడు. మణి-సుగంటి, ఆకాష్-అంజు, రాజారాం-పమ్మి, గోరేలాల్-గీత వారి వైవాహిక జీవితంలో సంవత్సరాల నిరీక్షణ తర్వాత పిల్లలతో ఆశీర్వదించబడాలని. మా విశ్వాసులు తమ పిల్లలను మరియు యువతను క్రమశిక్షణలో ఉంచడానికి వారి కోసం నిర్వహించబడే ఆధ్యాత్మిక సమావేశాలకు హాజరు కావడానికి. జంతాడ్, హసన్‌పుర గ్రామాల్లో చర్చి నిర్మాణం కొరకు. మా పెద్ద కుమార్తె డెబోరాకు క్రీస్తులో తగిన జీవిత భాగస్వామిని కనుగొనునట్లు.

## పాల్

### వెంకటేష్ వడ్డార్ & షీబా పి

క్రిస్మస్ సీజన్‌లో 3 కొత్త గ్రామాల్లో క్రిస్మస్ కరోల్‌లో భాగంగా సువార్త మొదటిసారిగా ప్రకటించబడింది. సాములి, పాసి, పిపల్యాకర గ్రామాల్లో నిర్వహించిన మహిళా సభలకు పలువురు మహిళలు హాజరై ఆశీర్వదించబడ్డారు. తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న 40 మంది సోలపూడి గ్రామంలో వారి కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు కరోల్ గానం మరియు సువార్త కరపత్రాలను పంపిణీ చేయడం ద్వారా క్రిస్మస్ సీజన్‌లో సువార్త పంచుకునే 20 గ్రామాల మధ్య దేవుడు పని చేయునట్లు. ఇటీవల మరణించిన వీర్‌సింగ్ కుటుంబ ఆదరణ కొరకు. సువార్తను వ్యతిరేకించే అంబాపానీకి చెందిన రైసింగ్ పటేల్ కొరకు. విశ్వాసి పూర్ణపట్ల గ్రామంలో ప్రభుత్వం అందించిన భూమిని పొందుకోడానికి పోరాడుతున్నందుకు అది అతనికి వచ్చునట్లు.

## మంత్రం అబద్ధం; యేసు సత్యం

జార్ఖండ్‌లోని ధులియాని గ్రామంలో కపోకిస్కూ అనే మాంత్రికుడు తన మంత్రతంత్రాలను అభ్యసిస్తున్నాడు. ఒక రోజు, అతను మా విశ్వాసి లూకాస్ ఇంటికి కొన్ని ఆచారాలు చేయడానికి వెళ్ళాడు, కానీ లూకాస్ అతని ఆచారాలను చేయనివ్వకుండా ఆపి, తన ఇంట్లోకి ప్రవేశించే ముందు తలుపు వద్ద ఉంచిన లేఖనాలను చదవమని చెప్పాడు. మాంత్రికుడు భయపడి, బలి కోసం తెచ్చిన రెండు పావురాలను తలుపు వద్ద వదిలివేసి, ఇంట్లో ఎవరైనా చనిపోతారని గ్రామస్తులకు చెప్పాడు. మరుసటి రోజు, పావురాలు చనిపోయాయి. అయితే, దేవుని దయ వల్ల, లూకాస్ కుటుంబం క్షేమంగా ఉంది. దీనిని చూసిన గ్రామస్తులు ఆశ్చర్యపోయారు మరియు మాంత్రికుడి మాటలు అబద్ధమని గ్రహించారు. వారు దేవుణ్ణి మహిమపరిచారు, క్రైస్తవ దేవుడే నిజమైన దేవుడు అని ప్రకటించారు. అల్లెలుయా!

# 13
# ఫిబ్రవరి

గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి స్టెల్లా ప్రభుదాస్, సంజీబ్ కుమార్ అంద్రప్, శ్రీమతి కంపుంగ్ టెబ చుచావ్, శ్రీమతి వయోలెట్ హన్స్డా

## అస్సాం

### గోగముఖ్ (ధఖువకన )

#### డెన్సింగ్. ఆర్ & కవిత

తమ వ్యవసాయ పనులను విశ్వాసులందరు పూర్తి చేశారు. ఒకరు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. తీవ్రమైన కడుపు నొప్పి మరియు గ్యాస్ట్రిక్ అల్సర్ నుండి జోతు పెంగుంగ్ స్వస్థత పొందినందుకు. చుక్కియా విశ్వాసుల సహకారంతో వెదురుతో నిర్మిస్తున్న చపారి చర్చి పూర్తయింది.

కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడుతూ మరియు తరచుగా హాస్పిటల్‌కు వెళ్తున్న అవిశ్వాసి రాహుల్ సింఘే కొరకు. మలేరియా మరియు తీవ్రమైన సమస్యలతో బాధపడుతున్న దేవోకాంటో కొరకు. వారి కుటుంబం నుండి బలమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్న మోనికా మరియు పల్లవి క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధపడునట్లు, విశ్వాసులు లుగితా పెగు, డోరా పెగు మరియు ఆల్ఫా పేయెంగ్ చర్చికి క్రమం తప్పకుండా హాజరయ్యేందుకు మరియు వారి విశ్వాసంలో వృద్ధి చెందడానికి. మిషనరీ కుమార్తె మిరాక్లిన్ చిన్నపాటి సర్జరీ నుండి త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉండునట్లు.

### లఖింపూర్

#### అరోన్సింగ్ నర్జారీ & రీనా

ఇద్దరు క్రీస్తును అంగీకరించారు. 6 కొత్త గ్రామాలలో సువార్త మరియు 5 గ్రామాలు ఔట్ రీచ్ మినిస్ట్రీ జరిగాయి. వ్యక్తిగత సువార్త ద్వారా దాదాపు 309 సువార్త కరపత్రాలు అందించబడ్డాయి, మరియు 39 మందికి వ్యక్తిగతంగా సువార్త ప్రకటింపబడింది. క్రిస్మస్ కారల్ సేవలను విశ్వాసుల ఇళ్లలో మరియు కొందరు విశ్వాసులు కానివారి ఇళ్లలో కూడా నిర్వహించాము. మద్యానికి బానిసలైన వారు ప్రార్థనల ద్వారా విడుదల పొందారు.

ఇద్దరు కొత్త విశ్వాసులు యేసుక్రీస్తులో విశ్వాసం పెరగడానికి. మాదకద్రవ్యాలకు చాలా చిన్న వయస్సులోనే బానిసైన అలినన్ నారాకు ప్రార్థనల ద్వారా విముక్తి పొందడం కొరకు. రాబోయే విశ్వాసుల ఆత్మీయ సమావేశం మరియు పెద్దల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం కోసం. వెనుకబడిన విశ్వాసులు పశ్చాత్తాపపడి ప్రభువు వైపుకు తిరిగి రావడానికి మరియు చర్చి మరియు మిషన్ కార్యకలాపాలలో పాల్గొనడానికి.

# 14
## ఫిబ్రవరి

శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి లాల్ నున్ మవి మర్ కిప్‌జెన్

# బీహార్

## రాణిగంజ్

### ఎం. అనంతన్ & నిషా. ఐ

10 గ్రామాలలో 61 ఔట్‌రీచ్ సమావేశాలు జరుగగా 1700 మంది సువార్త విన్నారు. 24 బైబిళ్లు మరియు 18 కొత్త నిబంధనలు అందించబడ్డాయి. సిమ్మా గ్రామానికి చెందిన సుధాకర్ 4 వ దశ క్యాన్సర్‌తో బాధపడుతూ బతికే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అతను తన తల్లితో ప్రార్థన చేయడానికి చర్చికి వచ్చాడు. దేవుడు వారికి రక్త క్యాన్సర్ నుండి అద్భుతమైన స్వస్థత ఇచ్చాడు.

సువార్త విన్న వారి రక్షణ కొరకు. సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు. ఒంటరిగా జీవిస్తున్న మిషనరీ తండ్రి మంచి శారీరక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం

## తూర్పు గంగానది ప్రాంతం

### బాబు పుష్పరాజ్ & రేచెల్ జోయిస్

జక్కర్‌గంజ్ గ్రామంలో నూతనంగా ఆరాధన ప్రారంభమైంది. లుకేమియా నాలుగో స్టేజీకి చెందిన సుమ్మ గ్రామానికి చెందిన సుధాకర్ లక్షలు ఖర్చుపెట్టినప్పటికి స్వస్థత చేకూరలేదు. కాని చర్చికి వచ్చి ప్రార్థన చేసిన తరువాత స్వస్థత పొందుకున్నాడు. ప్రభువు తన దయలో మిషనరీ దంపతులకు అందమైన మగబిడ్డను ఇచ్చాడు.

లాల్పూర్ గ్రామంలో దిలీప్ సదా నుండి భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తున్న వారు పశ్చాత్తాపపడునట్లు. తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న హరిహరరాం. క్రిస్మస్ సీజన్లో సువార్త విన్న వారి కొరకు. ప్రకాష్ జోహిందర్, సంజయ్ మరియు లాల్ బహదూర్, స్థానిక సువార్తికుడు, దేవుని చేతిలో శక్తివంతంగా ఉపయోగించబడునట్లు.

# జార్ఖండ్

## అమరపద

### వ్యాసుబాబు & సౌందర్య రేఖ

13 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య ద్వారా 13,166 మంది సువార్తను విన్నారు. దాదాపు 15 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. దాదాపు 9000 సువార్త కరపత్రికలు మరియు 13 బైబిళ్లు అందించబడ్డాయి. మూర్ఛ నుండి ధోన్ముని సోరెన్, డిజన్ హెంబ్రోమ్ మరియు రాంబర ముర్ము, ధేనా హన్స్‌డక్ మరియు జునాస్ హెంబ్రోమ్‌లను వివిధ వ్యాధుల నుండి ప్రభువు స్వస్థపరిచాడు.

తీవ్రమైన చలి నుండి పేదలు మరియు పెద్దల రక్షణ కోసం. సువార్త పంచుకోబడినందున అనేక మంది ఆత్మలను ప్రభువు వద్దకు తీసుకురావడానికి పవిత్రాత్మల పని కోసం. చర్చి పెద్దలు సాహెబ్జోటన్ మరాండి, జోనా ముర్ము, జోసువా హెంబ్రోమ్ మరియు అనిల్ ముర్ము దేవుని వాక్యంలో మరింత లోతుగా ఎదగడానికి. డంబర్‌సీర్ చర్చి నిర్మాణ పనుల పురోగతి కోసం . పక్షవాతం నుండి బిటియా ముర్ము మరియు రుషిలాల్ హెంబ్రోమ్, మూర్ఛ నుండి తలమే హెంబ్రోమ్, పిత్తాశయంలో రాళ్ల నుండి హేమ్లాల్ సోరెన్ మరియు క్షయవ్యాధి నుండి కలేసోర్ సోరెన్‌ల వైద్యం కోసం.

# 15 ఫిబ్రవరి

శనివారం

## పుట్టిన రోజు

డానియేల్ థామస్, శ్రీమతి మెర్సీ దెబోరా సెంథిల్, వసావె ఎలెషా ప్రభు, ఎం. అయ్యనార్

## జామ

### మున్నా మోహిందీయార్ & సుమితాదాస్

వేము సువార్తతో సుమారు 28 గ్రామాలలో 3200 మందిని చేరుకోగలిగాము. 26 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 22 ప్రాంతాలలో ప్రదర్శించ బడిన జీసస్ ఫిల్మ్‌ని దాదాపు 1500 మంది చూశారు. 3 గ్రామాల్లో క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించాము. చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం, కమిటీ సభ్యుల శిబిరం మరియు విశ్వాసుల శిక్షణా సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

క్రీస్తును అంగీకరించిన వారికి విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమం ద్వారా వారి విశ్వాసాన్ని ధృవీకరించునట్లు. చర్చి పెద్దలు తమ సంఘాలను ఆధ్యాత్మికంగా నడిపించడంలో బాధ్యత వహించాలి. సువార్తికులు తమ పరిచర్య పొడిగింపు కోసం మరింత తెరిచిన తలుపుల ను కనుగొనడం కోసం. పక్షవాతం నుండి రామ్‌ధోన్ సోరెన్ వైద్యం కోసం. పుతుల్ మరి యు హెంబ్రోమ్‌లకు డిప్రెషన్ నుండి మరి యు కొంతమందికి మూర్ఛ మరియు టిబితో బాధపడుతున్నారు.

## మిరాకిల్ గర్ల్స్ హాస్టల్

### ఎ.ఎవెలిన్ పాకియా & సావిత్రి ఎస్తేర్ కుమార్

పిల్లలందరూ తమ హాఫ్ ఇయర్లీ పరీక్షలు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా రాశారు. నూతన వసతి గృహాల పనులు ప్రారంభించబడ్డాయి. హాస్టల్‌కి తిరిగి వచ్చిన పింకీ మరియు సజిని కోసం. చిన్న పిల్లల వసతి గృహం కోసం పల కలు పరిష్కరించబడ్డాయి. దేవుని దయ మా విద్యార్థుల జీవితాల్లో అనేక సానుకూల మార్పుల ను తీసుకువచ్చింది. అనారోగ్యం నుండి కోలుకున్న మా సిబ్బంది కిరణ్, అనుష్ మరియు రూత్ మాల్టో కోసం . మరియం తన అండర్ గ్రాడ్యుయేట్ సెమిస్టర్‌ని విజయవంతంగా పూర్తి చేసింది.

గుడియా మరియు సుజీ తిరిగి హాస్టల్‌కి తిరిగి రావాలని. తగినంత నిధుల లభ్యతతో నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తి కావడానికి. మా సువార్తికుడైన విజిల్లా తండ్రి కాలు వాచిన స్థితిలో వైద్యం కోసం. పిల్లల బుక్‌లెట్ ద్వారా సువార్త విన్న వారికి క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించునట్లు. ఫిబ్రవరి మధ్యలో బోర్డు పరీక్షలు ప్రారంభమయ్యే గ్రేడ్ 11 మరియు 12 విద్యార్థుల కొరకు. మా టీనేజ్ అమ్మాయిలు ఇంటికి వెళ్లినప్పుడు వారి స్వచ్ఛత మరియు పవిత్ర జీవితాన్ని కాపాడుకోవడానికి. పిల్లల ఉపయోగం మరియు నిర్మాణ పనుల కోసం తగినంత నీటి కోసం.

# 16
## ఫిబ్రవరి

ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి పాన్ లత జెబకుమార్, సి. సతీష్ కుమార్

## మాండ్రో & భాగయ్య బాయ్స్ హాస్టల్

### సుదర్శన్ & ఫ్లోరెన్స్

### హిజం కెన్నెడీ సింగ్ & లింతోబి చాను

3 కొత్త గ్రామాలలో ప్రకటించబడిన సువార్తను 500 మంది విన్నారు. చబ్బి గ్రామానికి చెందిన ఒక మహిళ క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించింది. తుమిరిగి, చాబ్బి, బుదర్శిగి, అలికట్టిగి, ఇందిరానగర్, కరికెర, కావలికొప్ప, గణేష్‌పుర గ్రామాల్లో ఇంటింటికి క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఇస్లామిక్ విశ్వాసానికి చెందిన హాజిమ్మ కూడా మా ప్రార్థన సమావేశానికి హాజరయ్యారు.

15 ఏళ్ల వైవాహిక జీవితం గడిచిన గోవవ్వ, నాగప్ప దంపతులకు దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు. ముండ్‌గోడ్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన భూమి కోసం. పూజ, చంద్రకళ, రూపా, రుక్మిణ, హంజుమా, మంజునాధ్ దేశాయ్ మరియు నాగప్ప రక్షణ కొరకు. మామగారిని కోల్పోయిన కస్తూరి ఓదార్పు కోసం. గర్భస్రావం కలిగి ఉన్న కృపా ఓదార్పు పొందాలని మరియు త్వరలో పిల్లలను పొందాలని.

# పశ్చిమ బెంగాల్

## బాలూర్ఘాట్

### కింగ్స్లీ లివింగ్స్టన్ & డెల్ఫిన్

క్రిస్మస్ సీజన్ పాటలు, కరపత్రాల పంపిణీ మరియు బోన్‌హాట్, హరిపూర్ మరియు మంగళ్‌పూర్ గ్రామాలలో ఇంటి సందర్శనల కోసం. మంగళ్‌పూర్‌లోని 2 కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఔట్‌రీచ్ మినిస్ట్రీ ద్వారా 6 గ్రామాలలో బోధించిన సువార్తను 690 మంది విన్నారు. గోపాల్ మర్డి, మౌసమీ మర్డి, సోనాలి సోరెన్, మిలన్ సోరెన్ మరియు సుస్మిత వివిధ వ్యాధుల నుండి మా సువార్తికుడి భార్య పొందిన వైద్యం కోసం.

చర్చిలోని యువత మరియు పిల్లలు ప్రభువులో ఎదగడానికి మరియు తల్లిదండ్రులు వారిని క్రైస్తవ విశ్వాసంలో నడిపించడానికి. అమాత్‌పూర్ ఆరాధన సేవకు నాయకత్వం వహిస్తున్న స్వపన్ కిస్కు కోసం. సుశీల్ హస్డక్, సుజయ్ హస్డక్, నిరంజన్ మర్డి, కోమోల్ కిస్కు, ఇలియాస్ టుడు, కొమ్లేష్ కిస్కు మరియు రాకేష్ కిస్కు దేవుని పరిచర్యలో పాల్గొనేటట్లు తమ సాక్ష్యజీవితాన్ని కాపాడుకునేటట్లు. జోసెఫ్ ముర్ము, రమేష్ సోరెన్, తపోన్ మార్డి, సునీల్ టుడు మరియు సోనాలి ముర్ముల కుటుంబాలు క్రీస్తు యేసుపై విశ్వాసం ఉంచడానికి.

# 17 ఫిబ్రవరి

సోమవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి రుహామ గురు,
శ్రీమతి వంగలపుడి చాందిని కెనోజ్

# ఛత్తీస్‌ఘర్

## రఘునాథ్‌పూర్

### లౌలిన్ భూన్య & కిరణ్ భెంగ్రా

పిల్లలు మరియు సిబ్బంది మంచి ఆరోగ్యాన్ని బట్టి. పిల్లలు బాగా పరీక్షలు రాశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రిస్మస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ చలికాలంలో మన పిల్లల ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు వారి ఆరోగ్య రక్షణ కోసం. చదువులో బలహీనంగా ఉన్నవారు ప్రభువు నుండి జ్ఞానాన్ని పొందునట్లు. అబ్బాయిల హాస్టల్‌కి వంట మనిషి అవసరత కోసం. మిషనరీ తీవ్రమైన కాలు నొప్పి నుండి స్వస్థత కొరకు. ఈ సంవత్సరం 12 వ తరగతి పరీక్షలు రాస్తున్న మా పిల్లలు నితిన్ మరియు ఎబినేజర్ కోసం.

# ఒడిస్సా

## రాయ్‌రంగ్‌పూర్

### కూన చంద్ర పైక్ & కృతాంజలి పైక్

40 కొత్త గ్రామాలలో దాదాపు 4200 మందికి సువార్త ప్రకటించబడింది. 13 మంది వ్యక్తులు యేసుక్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరించారు. 3 కుటుంబాలు యేసుక్రీస్తు గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని కనబరుస్తాయి. సోంబన్ హెంబ్రోమ్ దుష్టశక్తుల బారి నుండి విడుదలయ్యాడు. సుక్రమ్ మరియు లింగు కుటుంబం ఒక బిడ్డతో ఆశీర్వదించబడింది. కొత్త విశ్వాసి రోయిసన్ సోరెన్ అంత్యక్రియలు ఎటువంటి ఆటంకాలు లేకుండా క్రైస్తవ పద్ధతి ప్రకారం జరిగాయి.

కొత్త విశ్వాసులు సాక్ష్యమిచ్చే జీవితాన్ని గడపడానికి. చర్చి ఆరాధనకు హాజరయ్యే వారు ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని త్వరగా ప్రకటించడానికి. శారీరక వికలాంగురాలైన నందిని మహాలి, పక్షవాతం నుండి అమ్రేంద్ర మరియు భగత్ సింగ్, క్షయవ్యాధి నుండి రబీహా, మంచాన ఉన్న స్థితి నుండి మాధురి పత్రా, నందియా నాయక్ మరియు నహీ హెబ్రోమ్, కిడ్నీ సంబంధిత అనారోగ్యం నుండి లక్ష్మీ నాయక్ కుష్టు వ్యాధి నుండి మరియు సోనా ముని తీవ్రమైన తలనొప్పి నుండి స్వస్థత కొరకు. సంగ్రామ్ సోరెన్ కైలాష్, బిజయ్ తుడు మరియు ఫుల్‌చంద్ నాయక్ కుటుంబాలకు సంతానం కొరకు. జయరాం నాయక్, సంగి కుండల్‌కల్ కుటుంబాలలలో నెలకొన్న గృహ సమస్యలను పరిష్కరించబడాలి.

# 18
## ఫిబ్రవరి

మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి తేజస్వీత బెబర్త, సి. సుకిన్‌లాల్

## జింక్‌పాణి

### అబ్రహం ఆలిస్ & షీబా

దేవుడు మిషనరీలు సువార్తను పంచుకోవడానికి మరియు మూడు గ్రామాలలో ఫాలోఅప్‌కు వీలు కల్పించాడు. 13 మంది వ్యక్తులు యేసుక్రీస్తు ప్రభువును అంగీకరించారు మరియు వారి విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ప్రార్థన ద్వారా దేవుడు పరమౌడి చర్చి యొక్క కిరుబా డియోగ్రామ్‌కు గనిలో మంచి ఉద్యోగం పొందడానికి సహాయం చేసాడు.

కోక్సో, తుయనానా, సోనాపోసి మరియు సాయిబాషా గ్రామాలలో ఆరాధన బృందాల ఏర్పాటు విజయవంతం కావడానికి . జైపూర్ మరియు పుక్రిబి గ్రామాలలో జరిగే యువజన శిక్షణ మరియు చర్చి పెద్దల శిబిరాలను విజయవంతం చేయడానికి. రక్త వాంతుల నుండి పార్వతి పూర్తి, కంటి సమస్య నుండి సలోని మరియు పక్షవాతం నుండి సుశాంత్ పన్రా వైద్యం కోసం. గనుల్లో ఉపాధి పొందేందుకు చర్చి పెద్ద శ్రాంపాణికి. మాపురా గ్రామంలో మా విశ్వాసులను బెదిరించే వారి పశ్చాత్తాపం కోసం .

## కియోంఝర్

### ప్రత్యూష్ నాయక్ & లియోనా

10 మంది వ్యక్తులు యేసుక్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించారు. 7 గ్రామాలలో దాదాపు 345 మందికి సువార్త ప్రకటించబడింది. వెనక్కి తగ్గిన గీతా పింగువ మళ్లీ విశ్వాసంలోకి వచ్చింది.

గురుపాణి ముండా కుటుంబంలో నెలకొన్న గృహ సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారమై శాంతి నెలకొనాలని. దుష్టశక్తుల బారి నుండి కులు ముండా విముక్తి పొందడం కోసం. చంద్ర ముండాను వ్యతిరేకించే గ్రామస్తులు పశ్చాత్తాపపడి యేసుక్రీస్తును అంగీకరించడానికి.

## జంబాని

### ఎఫ్రాయిం మల్లి & ప్రసోంసిత

మా విశ్వాసుల ప్రయత్నాల ద్వారా 3 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. క్రిస్మస్ రోజున 2000 సువార్త కరపత్రాలు అందించబడ్డాయి. కాసియాపెడ , లడుకపాస , ఫుల్‌బహారా, పెలియా, బహరకోర , సాహిలియా మరియు తరఘం గ్రామాలలో ఫాలోఅప్ జరిగింది.

దిలీప్ ముండా మన పరిచర్యలో ఉత్సాహంగా సహాయం చేయునట్లు. పిపుటి మరియు పుస్సుమ్ ముర్ము కుటుంబం యేసుక్రీస్తు ప్రభువును అంగీకరించడానికి. జగన్నాథ్‌పూర్, యెత్‌గోడ గ్రామాల్లో బాప్తిస్మాలు ఇవ్వబడ్డాయి.

# 19 ఫిబ్రవరి

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అన్బుమలర్ బాలమురుగన్

## దెంకనల్

### అశోక్ నాయక్ & సురభి నాయక్

విశ్వాసుల సహకారంతో 8 గ్రామాలలో సువార్త ప్రకటించబడగా సుమారు 180 మంది ప్రజలు విన్నారు. 100 సువార్త కరపత్రాలు మరియు కొత్త నిబంధన 40 కాపీలు అందించబడ్డాయి. జింగిరి బెడ, కోటపోస్సి మరియు పట్టర్‌కాడ గ్రామస్తులు యేసుక్రీస్తు గురించి తెలుసుకోవాలని ఆసక్తిగా ఉన్నారు.

విశ్వాసులను వ్యతిరేకించే నీరా హెంబ్రోమ్ యొక్క పశ్చాత్తాపం కోసం. తీవ్రమైన చలికాలంలో విశ్వాసులు మరియు మిషనరీల మెరుగైన ఆరోగ్యం కోసం. సువార్త పట్ల ఆసక్తి కనబరిచిన ముగ్గురు గ్రామస్తులు మరియు యేసుక్రీస్తును వీలైనంత త్వరగా అంగీకరించడానికి. పితాంపర్, కక్రి, సురుకాక్రి, నాథ్ హెంబ్రోమ్ మరియు పంగురు హెంబ్రోమ్ యేసుక్రీస్తుపై తమ విశ్వాసంలో దృఢంగా ఉండేందుకు.

## జాషిపూర్

### గణేష్ & సుమతి

8 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 94 మంది వ్యక్తులు యేసుక్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించారు మరియు వారి విశ్వాసాన్ని ప్రకటించారు. 16 గ్రామాల్లో ఫాలోఅప్ జరిగింది. జీసస్ సినిమాను ఒక గ్రామంలో ప్రదర్శించారు. ప్రాంతీయ స్థాయిలో ప్రణాళికా సమావేశం మరియు కార్యనిర్వాహక సమావేశాలు నిర్వహించబడ్డాయి.

హాడిపోగా, ఒరియగా, పహార్మాని, జముధి, ధాల్బున్‌గర్ హాస్టల్, పాలిసై మరియు పరాజందా గ్రామంలో చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడానికి. పూడికవన్ నుండి వ్యతిరేకతను ఎదుర్కొనే విశ్వాసులను దేవుడు బలపరచునట్లు. సక్కిడి ఇంటిలోని 8 మంది పిల్లలు తమ బోర్డు పరీక్షలు మంచిగా వ్రాయునట్లు. దీపాలి చేతి నొప్పి నుండి స్వస్థత కొరకు.

## రిములి

### అరవింద్ కుమార్ & హెలెన్ మరియం

ఈ శీతాకాలంలో ఆస్తమా వంటి కాలానుగుణ ఆరోగ్య సమస్యల నుండి దేవుడు పర్సాల గ్రామానికి చెందిన లిరికా ముండాను రక్షించాడు. మూడు రోజులపాటు కంటి చూపు కోల్పోయిన మక్కీ ముండా ప్రార్థనల ద్వారా చూపు తిరిగి పొందాడు. పడుపిల్ గ్రామానికి చెందిన గురువారి ఒక నిర్దిష్ట వీధి గుండా వెళుతున్నప్పుడు దుష్టశక్తి కారణంగా స్పృహతప్పి పడిపోయాడు, ప్రార్థనల ద్వారా దేవుడు అతనికి భయాన్ని అధిగమించడానికి సహాయం చేసాడు మరియు అతను నిర్దిష్ట వీధి గుండా నడిచేటప్పుడు అతను ఇప్పుడు సాధారణ స్థితిలో ఉన్నాడు. ఎలాంటి అవాంతరాలు లేకుండా వివిధ ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.

క్రమంగా కంటి చూపును కోల్పోతున్న శాంతి పోనీ కోసం. గీతా ముండా కడుపులో ఉన్న సమస్య నుండి స్వస్థత కొరకు. ఈ సంవత్సరం పరిచర్య లక్ష్యాన్ని పొందుకోడానికి సువార్తికుని దేవుని సహాయం కొరకు.

# 20
## ఫిబ్రవరి

గురువారం

### పుట్టిన రోజు

కున చంద్ర పైక్, వి. జాన్సన్,

శ్రీమతి బసంతి మరాండి హెబెల్

## ధల్భూమ్ఘుర్

### ప్రమోద్ కుమార్ & జశోదాబెన్

ఖైసాయ్ గ్రామంలో చర్చి పెద్దలకు శిక్షణకు పెద్దలందరూ హాజరై ప్రయోజనం పొందారు. గత 2 నెలలుగా రాత్రుళ్లు పొడి దగ్గు మరియు జ్వరంతో బాధపడుతున్న బలాయ్ సోరెన్ యేసుక్రీస్తు నుండి స్వస్థత పొందారు. 3 చోట్ల జరిగిన క్రిస్మస్ వేడుకలు ప్రభువుకు మహిమకరంగా జరిగాయి. దేవుడు మహి ముర్ము, జమాదార్ హెంబ్రోమ్, హెల్సీ హెంబ్రోమ్ మరియు రామదాస్ కిస్కులను వివిధ వ్యాధుల నుండి రక్షించాడు.

దిహా గ్రామానికి చెందిన తులాని హెబ్రోమ్ కాలు నొప్పికి స్వస్థత కొరకు. మిషనరీలు మరియు విశ్వాసుల మంచి ఆరోగ్యం కోసం మరియు తీవ్రమైన చలి నుండి రక్షణ కొరకు.

# గుజరాత్

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

2 కొత్త గ్రామాలలో 170 మందికి సువార్త ప్రకటించబడింది. 5 కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాయి. రామ్దాష్బాయికి, అతని కొడుకు నిద్రలో ఊపిరాడక దాదాపు చనిపోయినట్లు కనిపించాడు, కానీ ప్రార్థనల ద్వారా జీవితాన్ని తిరిగి పొందాడు. మహుదబరి గ్రామంలో క్రిస్మస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అనుమతితో నిర్వహించారు. ఉల్వా గ్రామానికి చెందిన సెల్లిబెన్ 10 ఏళ్లుగా కడుపునొప్పితో బాధపడుతుండగా ప్రభువు నుండి స్వస్థత పొందింది. మహుదబరి మరియు కటామడి గ్రామాలలో పక్కా చర్చిల నిర్మాణానికి గ్రామపెద్దల నుండి చట్టపరమైన అనుమతిని పొందడానికి ప్రభువు మాకు సహాయం చేసాడు.

మహుదబరి మరియు కత్మాడి గ్రామాలలో చర్చి నిర్మాణంలో విశ్వాసంలో సహకారం కొరకు. గత 6 సంవత్సరాలుగా కంటి నొప్పి మరియు శరీర నొప్పితో బాధపడుతున్న ముఖేష్ వైద్యం పొందేందుకు. సానుబెన్కి సం॥ము నుండి ఉన్న ఛాతీ నొప్పి నుండి స్వస్థత కొరకు. పరిచర్యను వ్యతిరేకిస్తున్న నడుబాయి మరియు ఈశ్వరభాయిలలో మార్పు కొరకు.

## ఖేర్గాం హాస్టల్

### కుమరన్ జి జెలిన్ & జెయ ప్రాత

15 గ్రామాలలో సువార్తను 250 మంది విన్నారు. 24 మంది వ్యక్తులు సువార్తకు స్పందించి క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. నిర్వహించిన 2 యువజన సభల్లో వంద మంది పాల్గొన్నారు. 3 విభాగాల్లో మహిళా సమ్మేళనం నిర్వహించారు. కీలిపాని ఫీల్డ్లో సెలవు సమయంలో విబిఎస్ నిర్వహించబడింది. పాము కాటుకు గురై వైద్యం పొందిన మణిలాల్, సుక్రియా, ఊర్మిళ మరియు గోపి సంపూర్ణ స్వస్థత పొందుకున్నారు. గుండెపోటు వచ్చిన రమీలకు కోలుకుంటున్నారు.

శరీర నొప్పి నుండి హంసా బెన్, సాధారణ బలహీనత నుండి హేతల్ బెన్, ఛాతీ నొప్పి నుండి అను బెన్, స్త్రీ జననేంద్రియ సమస్య నుండి సుశీలా బెన్ మరియు అనేక వ్యాధుల నుండి రేష్మి బెన్ వైద్యం కోసం.

# 21
# ఫిబ్రవరి

శుక్రవారం

**పుట్టిన రోజు**

ఎస్. తిలక్

## అహ్వా & పిపల్వాడ

### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్ ఎం

22 గ్రామాలలో 100 మంది సువార్తను విన్నారు. బన్నమల్, చించినగూడ, తక్లిపాడు గ్రామాల్లో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. బమోరి యా ప్రాంతానికి చెందిన సునీల్ నాగుపామును ఎదుర్కొన్నప్పుడు అద్భుతంగా తప్పించుకున్నాడు. దుంగర్డలోని చర్చి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగాయి. మొులాచార్య గ్రామానికి చెందిన సావిత్రి చికున్‌గున్యా నుంచి వైద్యం పొందింది. అన్ని సభల్లో క్రిస్మస్ కారల్స్ మంచిగా జరిగాయి.

పెద్దల శిక్షణా కార్యక్రమంలో మన చర్చి పెద్దలు పాల్గొని ఆశీర్వదించబడాలని. చర్చి నిర్మాణంలో కాంట్రాక్టర్‌కు - చర్చి కమిటీ వారికి సరైన అవగాహన కొరకు, తద్వారా నిర్మాణం సజావుగా జరుగునట్లు. కెరపడ చర్చి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తగునట్లు. దేవరపాడ గ్రామ చర్చి నిర్మాణం కోసం ఒకరు తన భూమిని విరాళంగా ఇచ్చాడు , అయితే గ్రామస్తుల వ్యతిరేకత కారణంగా అతని స్వంత సోదరుడు ఇప్పుడు వ్యతిరేకిస్తుండగా ప్రభువు జోక్యం చేసుకోవాలని ప్రార్థించండి.

## కప్రద

### బిదుష్‌కుమార్ నాయక్ & ప్రీతిబాల ప్రధాన్

5000 మంది వ్యక్తులు సువార్తను విన్నారు మరియు వారిలో 99 మంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 4 చోట్ల నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమంలో సుమారు 20 వేల మంది హాజరయ్యారు. కస్తూనియా గ్రామానికి చెందిన అజితబాయి భార్య 7 సార్లు గర్భస్రావాలకు గురైంది, చివరకు ప్రభువు వారికి బిడ్డను అనుగ్రహించాడు. మంత్రగాడైన జంభోనా గ్రామానికి చెందిన బహుదుర్‌భాయ్ ప్రభువును రక్షకునిగా అంగీకరించాడు. తన గ్రామం నుంచి తప్పిపోయిన ఏడేళ్ల బాలిక దృష్టి సురక్షితంగా తిరిగి వచ్చింది.

వ్యతిరేకత వలన ఆగిపోయిన పతేర్డి చర్చి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమై త్వరగా పూర్తగునట్లు. గర్మల్, ఘోత్వాల్, మలుండి, కెర్పడలో చర్చి నిర్మాణ పనులు త్వరగా పూర్తగునట్లు. అమిత్వా గ్రామంలో చర్చి నిర్మాణానికి అనుమతులు కొరకు. పరిచర్యను వ్యతిరేకిస్తున్న వారిలో మార్పు కొరకు.

# 22
## ఫిబ్రవరి
శనివారం

## నిజార్ & సెలంబ
### యువనేష్ టి ఝాన్సీ రాణి

178 మంది సువార్తను విన్నారు. ఒక కొత్త గ్రామంలో సువార్త ప్రకటించబడింది. 10 బైబిళ్లు, 10 కొత్త నిబంధనలు పంపిణీ చేశారు. బాధుబాయి నరాల నొప్పి నుండి వైద్యం పొందింది. ప్రభువు మన విశ్వాసుల పొలాలను మంచి పంటతో ఆశీర్వదించాడు. జమునాబెన్ కుటుంబం ఒక పాపతో ఆశీర్వదించబడింది.

వసావె ప్రజలు తమ విశ్వాసంలో బలంగా ఉండాలని మరియు వారి సమాజానికి సాక్ష్యమివ్వాలని. 9 గ్రామాల్లో క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రణ్‌వీర్ భాయ్ మానసిక అనారోగ్యం నుండి కోలుకునేటట్లు. 5 సంవత్సరాల వైవాహిక జీవితం తర్వాత సంతానం లేని అర్పణాబెన్ మరియు ప్రియాంకబెన్ కుటుంబల కొరకు. సువార్తబెన్‌కు తగిన జీవిత భాగస్వామి కొరకు.

## మోటపొండా
### మార్కస్ మాల్టో & సారా మాల్టో

9 మంది విశ్వాసుల ఇళ్లలో జరిగిన కరోల్ గానంలో పాల్గొన్న యువత మరియు ఇతర విశ్వాసులు. ఐక్య క్రిస్మస్ కార్యక్రమంలో 1000 మంది ప్రజలు పాల్గొన్నారు. ఆత్మీయంగా ఎదుగుతున్న అహిలేష్ భాయ్ కోసం.

జగదీష్ మానసిక వ్యాధి నుండి స్వస్థత పొందాలని. గత 1 సంవత్సరంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ధీనా బెన్ స్వస్థత కొరకు. క్రీస్తు కొరకు తన కుటుంబ సభ్యుల నుండి వెలివేయబడిన నార్గిస్ భాయ్ నివాసముండుటకు మంచి ప్రదేశము కొరకు. మరియు అతని కుటుంబం ప్రభువును అంగీకరించునట్లు.

## దాద్రా నగర్ హవేలీ
## సిల్వస్సా
### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి పరిమళం

అంధర్‌పాడ గ్రామానికి చెందిన వందనా బెన్ క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. జీర్వాల్ గ్రామానికి చెందిన పాతుబెన్ విషపూరిత పాము కాటు నుండి అద్భుతంగా తప్పించుకున్నాడు. నెల రోజులకు పైగా నడవలేని స్థితిలో ఉన్న వస్తీ బెన్ ఇప్పుడు నడవగల ుగుతున్నాడు. అంబారి గ్రామానికి చెందిన సైనా బెన్, వరోలి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. సికల్దా గ్రామంలో క్రిస్మస్ కార్యక్రమానికి 50 మంది హాజరయ్యారు . రాజ్‌కర్‌చోండ్ గ్రామానికి చెందిన జీవన్‌బాయి డిప్రెషన్ నుంచి కోలుకుంది.

పొగాకుకు బానిసలైన మన విశ్వాసులలో చాలామంది తమ చెడు అలవాటును విడిచి పెట్టునట్లు. చర్చికి రావడానికి ఇష్టపడని బొండో గ్రామానికి చెందిన సునీల్ మరియు శిల్ప కోసం. వర్నా గ్రామానికి చెందిన జోష్నా బె న్ మరియు మస్కర్‌చోండ్ గ్రామానికి చెందిన బిసుబాయి మరియు రష్మిల్లా మానసికరుగ్మత నుండి వైద్యం పొందేందుకు. విజయ్-జోష్న, సంజయ్-చంద్రిక, సురేష్-రేణుక, అశోక్ - జయంతి, కాను-పార్వతి కుటుంబాలను దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. 3 సంవత్సరాల నడవలేని పరిస్థితుల్లో ఉన్న విశ్వాసి దిలీప్‌భాయ్ నడువగల్గునట్లు.

# 23 ఫిబ్రవరి

ఆదివారం

## పుట్టిన రోజు

డి. ఐజక్ రాజ, సెంథిల్ కుమార్ తిమోతి, శ్రీమతి అనిత ప్రభ ఆనంద్‌కుమార్, శ్రీమతి ఈమండి అనురాధ బంగారు,

# మహారాష్ట్ర

## సుర్గాణ

### టి. మయిల్‌సామి & యేసుమణి టి

ససర్లా, అలర్తిదాం మరియు మెలుస్కే అనే మూడు గ్రామాలలో దేవుని వాక్యాన్ని పంచుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. దాదాపు 1868 మంది సువార్తను విన్నారు మరియు 106 మంది వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు. దిండోరి, బహ్రే మరియు సుర్గాణ ఫీల్డ్‌లో క్రిస్మస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఖండోల్పా గ్రామంలో 5 నెలల క్రితమే ఆరాధన కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి ఇప్పుడు అక్కడ 5 కుటుంబాలు రక్షణ పొందాయి. వెనక్కి తగ్గిన తొండలపాడు గ్రామానికి చెందిన లాషాబాయి కుటుంబం తిరిగి ప్రభువుపై విశ్వాసం ఉంచింది. బఫ్ఫన్ గ్రామంలోని ఒక కుటుంబం మద్యానికి బానిసత్వం నుండి విముక్తి పొందిన తర్వాత ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకుంది.

పునప్రారంభానికి వ్యతిరేకత కారణంగా పార్ధార్డి గ్రామంలో ఆగిపోయిన చర్చి నిర్మాణ పనుల కోసం. రాబోయే వాలంటీర్ల కోసం. మహిళల, సండే స్కూల్ శిక్షణా సమావేశాలు కొరకు. కుకుడ్నే గ్రామంలో తమ విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన వారందరు పశ్చాత్తాపంతో ప్రభువు వైపు తిరిగి రావడానికి. అమ్జార్ గ్రామంలో సువార్త కోసం ప్రభువు ద్వారాలు తెరుచునట్లు. బహ్రే అమ్బ్యా గ్రామంలో చర్చి నిర్మాణం కోసం. పింపాల్‌వాడి గ్రామానికి చెందిన మీరాబాయి దుష్టాత్మ నుండి విముక్తి పొందేందుకు.

## ఇగత్‌పురి

### నాగరాజన్ & తిలగవతి

రెండు కొత్త గ్రామాలు - కోనే మరియు ఘోట్కర్ గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. అన్వేషకులకు 16 కొత్త నిబంధనలు మరియు 4 బైబిళ్లు అందించబడ్డాయి. 8 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కరగావ్, అవేలి, పరేలి, తలగావ్ మరియు పైనావ్ గ్రామాలలో ఫాలో అప్ మినిస్ట్రీ నిర్వహించారు. తలగావ్ గ్రామానికి చెందిన అమిత తన వ్యవసాయ భూమిలో మోకరిల్లి, పంట దిగుబడి కష్టసాధ్యంగా ఉందని, ఈ సంవత్సరం తన దిగుబడిని ఆశీర్వదించాలని ప్రభువును వేడుకోగా, ప్రభువు ఆమె ప్రార్థనలకు సమాధానంగా మంచి పంటను ఆశీర్వదించాడు. చెవినొప్పితో బాధపడుతున్న జఠగావ్ గ్రామానికి చెందిన శిల్ప వైద్యం పొందింది. టేజెల్ దుష్ట ఆత్మ నుండి విముక్తి పొందాడు. ఇటీవలే పెళ్లి చేసుకున్న చిత్ర తన బంగారు గొలుసును పోగొట్టుకుని మనస్ఫూర్తిగా ప్రార్థించగా అద్భుతంగా గొలుసు దొరికింది.

తలగావ్ గ్రామానికి చెందిన బాలు, కాలూ మరియు ముకనేవాడి గ్రామానికి చెందిన యోగేష్ వరుసగా డిప్రెషన్ మరియు మద్యపానంతో బాధపడుతున్నారు. వెనుకబడిన విశ్వాసులు సంజయ్, నివృత్తి, కృష్ణుడు మరియు రాజారాం కోసం పశ్చాత్తాపం కొరకు. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న ముక్కనవాడి గ్రామానికి చెందిన రోహిత్ కొరకు. అవేలి గ్రామానికి చెందిన కలుముకనే ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులను స్వీకరించడానికి అర్హులు, బహుశా అతని క్రైస్తవ విశ్వాసం కారణంగా రికార్డులలో అతని పేరు లేదు. ప్రభువు జోక్యం చేసుకుని అతనిని ఆదుకోవాలని. ధామిని గ్రామంలోని ఐదు కుటుంబాలు బహిరంగ విశ్వాస ప్రకటనకు సిద్ధమవుతున్నాయి, వారు దృఢంగా ఉండేందుకు.

## 24 ఫిబ్రవరి

సోమవారం

## మషావద్ & తలోడా బాయ్స్ హాస్టల్

### భరణిధరన్ & సెల్వరాణి

సువార్త ద్వారా 2 కొత్త గ్రామాలైన అవ్గా మరియు పడాల్డలను చేరుకోవడానికి ప్రభువు మనకు సహాయం చేసాడు. 3 కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాయి మరియు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమయ్యాయి. అనారోగ్యం నుండి ధంకర్, కడుపులో కణితి నుండి లక్ష్మి షమ్సీ బాయి స్వస్థత పొందారు. వైద్య సదుపాయాలు లేని పర్వత ప్రాంతంలో సురక్షితంగా బిడ్డకు జన్మనిచ్చిన విల్లీ భాయ్‌ను బట్టి స్తుతించండి.

3 కంటి శస్త్రచికిత్సల తర్వాత కూడా చూపు లేకపోవడంతో బాధపడుతున్న మోంగా ఇప్పుడు స్వస్థత పొందాలని కోరుతూ మా ఆరాధన సేవకు హాజరవుతున్నాడు ప్రభువు అతనిని బాగుచేయునట్లు. నడవలేక ప్రమాదానికి గురైన అరుణ్ కోసం. 8 సంవత్సరాల వైవాహిక జీవితం తర్వాత పిల్లల కొరకు చూస్తున్న సేవంతా కోసం. 10 ఏళ్ల సోనాలి కాలేయ వ్యాధి నుండి వైద్యం పొందేందుకు. లివర్ సమస్య నుంచి సోనాలి కోలుకునేట్లు. కొత్త గ్రామాలైన అవ్గా మరియు పడల్డ ప్రజలకు సువార్త ప్రకటించబడునట్లు.

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

క్రిస్మస్ సీజన్లో 1100 మంది ప్రజలు సువార్తను విన్నారు. 22 విశ్వాసులయ్యారు మరియు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ఫాలోఅప్ కేవషియాపాడలో నిర్వహించబడుతోంది. సమర్‌దేవ్, నింబారి, జమన్‌పాని, టేకవాడే మరియు తారాడే గ్రామాలు మరియు దాదాపు 200 మంది ప్రజలు సువార్తతో ఫాలోఅప్ చేయబడుతున్నారు. దపాసియా, సాంగి ఎ గ్రామాల్లో సత్సంగ్ నిర్వహించగా దాదాపు 250 మంది కొత్తవారు పాల్గొన్నారు. ఉమరద్, సమరియా గ్రామాల్లో నిర్వహించిన బాలల శిబిరంలో 32 మంది చిన్నారులు పాల్గొన్నారు. స్త్రీల యొక్క బైబిల్ స్టడీ, చిన్న ప్రార్థన గ్రూప్ సెల్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి.

యోగేష్ అనే బిడ్డ బ్లడ్ క్యాన్సర్ నుండి వైద్యం పొందేందుకు. సుర్మాల్ మరియు కువర్సింగ్ మద్యవ్యసనం నుండి విముక్తి పొందడం కోసం. బోరాడి గ్రామానికి చెందిన సుమి డిప్రెషన్ నుండి విముక్తి పొందాలని. విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. రాబోయే పరిచర్య కార్యక్రమాలు విజయవంతం కావడానికి మరియు ఫలాలను ఇవ్వడానికి.

# 25 ఫిబ్రవరి

మంగళవారం

## పుట్టిన రోజు

శ్రీమతి సుబ్రా మార్గ్ మింటు కుటుం, శ్రీమతి సారథి అరు-ణ్ కుమార్, శ్రీమతి సుమతి గణేష్, శ్రీమతి నీతు దినేష్ కుమార్, స్టీఫెన్ హన్స్డా, శ్రీమతి ఏంజెల్ జెబహెప్సీ

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

మడ్గోన్ గ్రామంలో క్రిస్మస్ పాటలు మరియు కార్యక్రమానికి హాజరైన వారిలో 22 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. దేవుని దయతో మద్గోన్ గ్రామంలో చర్చి ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. 10 గ్రామాలలో సువార్త ప్రచారం జరిగింది.

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన వారికి, సాక్ష్యమిస్తూ జీవించడానికి. మనార్ మరియు చిల్లార్ యొక్క కొత్త ఔట్రీచ్ ప్రాంతాల కోసం, ఆ ప్రాంతంలో సువార్త ఫలవంతం కావాలి. పెద్దలు మరియు స్థానిక సువార్తికుల శిక్షణల కోసం. వర్లీ భాష కొత్త నిబంధన ఆశీర్వాదకరమగునట్లు. మానసిక వ్యాధితో బాధపడుతున్న దత్తు హర్వాలే స్వస్థత కొరకు.

# కర్ణాటక

## షిగ్గావ్

### నరేంద్ర కుమార్

తమ వైవాహిక జీవితంలో 6 సంవత్సరాలుగా పిల్లలు లేని లక్ష్మి-దేవరాజ్‌కు బిడ్డ పుట్టడం అసాధ్యం అని వైద్యులు చెప్పారు. వారు చర్చికి వచ్చి విశ్వాసంతో ప్రభువుకు మొరపెట్టగా ప్రభువు వారికి శిశువును అనుగ్రహించాడు. నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమాల ద్వారా దాదాపు 5550 మంది సువార్తను విన్నారు మరియు దాదాపు 6000 కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. పవిత్ర మరియు అనూష దుష్టాత్మ నుండి విముక్తి పొందారు. కిడ్నీ స్టోన్ నుండి దేవుడు మిషనరీని స్వస్థపరిచాడు.

సువార్త విన్న మరియు సువార్త కరపత్రాలను స్వీకరించిన వారి మారుమనస్సు కొరకు. మన పాత విశ్వాసులలో కొందరు పశ్చాత్తాపపడి, చర్చి పట్ల తమ అలసత్వపు మార్గాలను మార్చుకునేటట్లు. మా ఎమ్మెల్యే యాసిర్‌ఖాన్ పఠాన్ మరియు అజీమ్‌పీర్ ఖాద్రీ శ్మశాన వాటిక కోసం మా ప్రతిపాదనను అంగీకరించి దానిని మంజూరు చేయునట్లు. యేసుక్రీస్తును విశ్వసించే వారికి వారి విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకునే ధైర్యం కొరకు.

## ముండ్‌గోడ్

### గిరి బాబు &లూర్దు మేరీ

3 కొత్త గ్రామాలలో ప్రకటించబడిన సువార్తను 500 మంది విన్నారు. చబ్బి గ్రామానికి చెందిన ఒక మహిళ క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా విశ్వసించింది. తుమిరిగి, చాబ్బి, బుదర్సిగి , అలికట్టిగి , ఇందిరానగర్, కరికెర , కావలికొప్ప , గణేష్‌పుర గ్రామాల్లో ఇంటింటికి క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఇస్లామిక్ విశ్వాసానికి చెందిన హాజిమ్మ కూడా మా ప్రార్థన సమావేశానికి హాజరయ్యారు.

గోవవ్వ, నాగప్ప దంపతులకు 15 ఏళ్ల వైవాహిక జీవితం గడిచినా సంతానం లేనందున ప్రభువు వారికి బిడ్డను అనుగ్రహించునట్లు. ముండ్‌గోడ్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన భూమి కోసం. పూజ, చంద్రకళ, రూపా, రుక్మిణ, హంజుమా, మంజునాధ్ దేశాయ్ మరియు నాగప్ప యేసుక్రీస్తులో రక్షణను అనుభవించునట్లు. మామగారిని కోల్పోయిన టిబెటన్ సెటిల్‌మెంట్‌కు చెందిన కస్తూరి ఓదార్పు కోసం. గర్భస్రావం కలిగి ఉన్న కృపా కోసం యేసులో ఓదార్పు పొందాలని మరియు త్వరలో పిల్లలను పొందాలని.

# 26 ఫిబ్రవరి

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

**పుట్టిన రోజు**

సురేష్ జోసఫ్

## నిడగుండి

### మంజ్య నాయక్ ఎల్. & రత్న

మేము యేసుక్రీస్తు సువార్తతో 400 మందిని చేరుకోగలిగాము. 2 కొత్త గ్రామాలకు చేరుకోగా, 20 చోట్ల ఫాలోఅప్ జరిగింది. సువార్త పంచుకోవడానికి మరియు ప్రార్థన చేయడానికి 25 ఇళ్లను సందర్శించారు. బిబి వాడి మరియు సొల్హాల్లాలో సమూహ ప్రార్థనా కూడికలు నిర్వహించబడ్డాయి. 400 మందికి క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించారు. చాలా తక్కువ బరువుతో నెలలు నిండకుండానే బిడ్డకు జన్మనిచ్చిన కౌసల్య ప్రార్థించినప్పుడు ప్రభువు శిశువుకు మంచి ఆరోగ్యం మరియు బరువు పెరుగునట్లు ఆశీర్వదించాడు.

నిడగుండిలో రాబోయే పరిచర్య కొరకు. లో బిపితో బాధపడుతున్న శాంతా బాయి కొరకు. నిడగుండి ఫీల్డ్‌లో మిషన్ పని కోసం ఒక కొత్త స్థానిక సువార్తికుని కోసం.

## ముందరగి

### శామ్యూల్ బెబర్తా

362 మందికి సువార్త ప్రకటించడింది. హడగల్లి తాలూకాలోని రెండు కొత్త గ్రామాలు సువార్త ప్రకటించడింది. ముందరగికి చెందిన మా చర్చి యువకుడు దుర్గేష్‌కు ప్రాణాంతక వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది, అయితే ప్రార్థనల ద్వారా అతడు స్వస్థత పొందాడు. క్రిస్మస్ వేడుకలకు 475 మంది హాజరయ్యారు మరియు కొంతమంది పోలీసులు కూడా ప్రేక్షకుల్లో భాగమయ్యారు. బళ్లారి జిల్లా బంజారా కమ్యూనిటీకి సువార్త ప్రకటించబడింది.

బళ్లారి జిల్లాలో సువార్త ప్రకటించవలసిన 57 గ్రామాల కోసం మరియు ఎంపిక చేసుకున్న వారి కోసం సత్యాన్ని కనుగొనండి. బాల్య వివాహాలు మరియు తక్కువ అక్షరాస్యత రేటుతో బానిసలుగా ఉన్న కుంచికేరి కమ్యూనిటీ ప్రజలు యేసుక్రీస్తును అంగీకరించడానికి. మార్తమ్మ, మెర్సీమ్మ, ఈరమ్మ, లక్ష్మి, సుంకళతమ్మ, జయమ్మ, మైలమ్మ , దేవీయమ్మ , ప్రేమలతమ్మ గత 7 నుంచి 20 ఏళ్లుగా అప్పుల బాధతో చర్చికి రాలేకపోయారు. వారి క్రైస్తవ విశ్వాసం కారణంగా వారి గ్రామంలో నిరంతరం వేధింపులకు గురవుతున్న దుర్గమ్మ మరియు రంగమ్మ బలంగా మరియు ధైర్యంగా ఉండేందుకు.

## దేవునికి అసాధ్యం ఏమీ లేదు!

మహారాష్ట్రలోని ఇగత్‌పురి ఫీల్డ్‌లోని దామ్ని గ్రామానికి చెందిన మన విశ్వాసి రతన్ కుమారుడు 5 ఏళ్ల భూషణ్ అనుకోకుండా ఒక పాలరాయిని మింగేశాడు. ప్రథమ చికిత్స చేసినప్పటికీ, పాల రాయిని తొలగించలేకపోయింది. రతన్ భార్య లలిత తన కొడుకును ఆసుపత్రికి తీసుకెళ్లే ముందు ప్రార్థన చేయాలని నిర్ణయించుకుంది. ప్రార్థన తర్వాత, పాలరాయి అద్భుతంగా అతని గొంతు నుండి దాని కడుపులోకి కదిలింది. భూషణ్ ఆ రాత్రి బాగా నిద్రపోయాడు. మరుసటి రోజు ఉదయం పాల రాయి సహజంగా మలం గుండా వెళ్ళింది. రతన్ కుటుంబం చర్చిలో సాక్ష్యాలను పంచుకోవడం ద్వారా దేవుడిని మహిమపరిచింది.

# 27 ఫిబ్రవరి

గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి నియాంగ్ కాన్ మన్ వుం బియాక్ లాల్, శ్రీమతి అనిత శిశుపాల్, శ్రీమతి గైజల్‌హింగ్ కిప్‌జెన్ సిఖోతంగ్

## ఆంధ్రప్రదేశ్

### రొడ్డం

**దేబదత్త లిమా & సోనియా రాణి జెనా**

దాదాపు 200 మందికి సువార్త ప్రకటించబడింది. 4 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య ద్వారా సువార్త కూడా పంచుకోబడింది. సానిపల్లి గ్రామంలో జరిగిన బహిరంగ విశ్వాసం కార్యక్రమంలో 10 మంది విశ్వాసం వ్యక్తం చేశారు. బండపల్లి గ్రామంలో నిర్వహించిన పెద్దల మీట్‌లో 8 మంది చర్చి పెద్దలు పాల్గొన్నారు. చెరుకూరు, రొడ్డం గ్రామాల్లో ప్రదర్శించిన జీసస్ చిత్రాన్ని 24 మంది వీక్షించారు. సుదీర్ఘ విరామం తర్వాత తురుకళ్లపట్టణం గ్రామంలో క్రిస్మస్ కార్యక్రమంతో ఆరాధన కార్యక్రమాలు పునప్రారంభమయ్యాయి

తురుకళ్ళపట్టణం గ్రామంలో ప్రారంభించిన ప్రార్థనా కూడిక విరామం లేకుండా కొనసాగాలని క్రైస్తవ పరిచర్యను ఎదిరించి చర్చి ఆస్తులను పాడు చేసిన రాజు కోసం. మానసికంగా, శారీరకంగా వికలాంగుడైన రాజమ్మ వైద్యం అందుకోవడం కోసం. రోథమ్ గ్రామానికి ఒక సువార్తికుడు మరియు చర్చి నిర్మించడానికి అనువైన స్థలం కోసం.

### నల్లమాడ

**దినేష్ మారయ్య & మేరీ ముర్ము**

క్రిస్మస్ కార్యక్రమాల సమయంలో ఇవ్వబడిన కరపత్రాల ద్వారా 980 మంది ప్రజలు సువార్తను విన్నారు. నల్లమాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో పలువురు మహిళలు పాల్గొన్నారు, అది వారికి ఆశీర్వాదకరంగా ఉంది. చర్చిలలో బుధవారం ఉపవాస ప్రార్థన యొక్క అభ్యాసం విజయవంతంగా అమలు చేయబడింది.

నల్లమడలో చర్చి నిర్మించడానికి అవసరమైన భూమి మరియు సహకారం కోసం. గత ఐదేళ్లుగా దురాత్మచేత పీడింపబడుతున్న మరియమ్మను ఇప్పుడు స్వస్థత కోసం ప్రార్థనా సమావేశాలకు తీసుకువస్తున్నారు. క్రీస్తును అంగీకరించి, వారి స్వస్థత కోసం చర్చికి వచ్చే ప్రజలు తమ సామాజిక భయాన్ని పోగొట్టి, క్రీస్తును బహిరంగంగా ఒప్పుకునేట్లు

## గంగూ బెన్ విశ్వాసం మరియు దేవుని జోక్యం!

గంగూ బెన్ అనే భక్తురాలు మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని ఇగత్‌పురి ఫీల్డ్ సమీపంలోని తల కావో గ్రామంలో నివసిస్తుంది. ఆమె తన కుమార్తె చిత్రను పొరుగు పట్టణంలోని ఒక కుటుంబంలో ఇచ్చి వివాహం చేసింది. అయితే, చిత్ర తన తల్లి ఇంటికి వెళ్ళినప్పుడు, ఆమె ధరించిన బంగారు గొలుసును పోగొట్టుకుంది. ఆమె అత్తమామల ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, గొలుసు పోగొట్టుకున్నట్లు ఆమె చెప్పడాన్ని ఎవరూ నమ్మలేదు. ఆమె దానిని తన కుటుంబానికి ఇచ్చి, ఇప్పుడు దానిని పోగొట్టుకున్నట్లు నటిస్తోందని అనుమానించి వారు కోపంగా ఉన్నారు. ప్రతిస్పందనగా, చిత్ర మరియు ఆమె తల్లి గంగూ బెన్ ప్రార్థన మరియు ఉపవాసం చేస్తూ దేవుని సహాయం కోరుతూ వెళ్లారు. ఆయన దయతో, దేవుడు పోగొట్టుకున్న గొలుసును కనుగొనడానికి వారిని నడిపించాడు. దేవునికే మహిమ కలుగుగాక!

# 28
## ఫిబ్రవరి
శుక్రవారం

### పుట్టిన రోజు
పి. విను, జె. శామ్యుల్,
శ్రీమతి ఐరిన్ లెట్టన్‌మౌంగ్ హోయ్‌కిప్

## కొత్తచెరువు
### దేశాయ్ దిలీప్ & రంధే లక్ష్మీబెన్, నవషు భాయ్
ఓబులమ్మ అనే మహిళ ప్రార్థనకు తీసుకురాబడి విశ్వాసుల ప్రార్థన ద్వారా దురాత్మబారి నుండి విముక్తి పొందింది మరియు ఇప్పుడు ఆమె కుటుంబం మొత్తం క్రీస్తుపై విశ్వాసం కలిగి ఉంది. ఒకరు క్రీస్తుని ప్రకటించి చర్చిలో సభ్యుడయ్యాడు. మహిళా సమ్మేళనంలో 15 మంది పాల్గొన్నారు. క్రిస్మస్ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగాయి.

కేశవమా మోక్షానుభవాన్ని పొందాలని మరియు లాగేసుకున్న తన భూమిని తనకు తిరిగి ఇవ్వమని ప్రార్థిద్దాం. కింద పడి హిప్ ఫ్రాక్చర్ అయిన కంగనా త్వరగా కోలుకోవాలని. రోజురోజుకూ పెరుగుతున్న సువార్త వ్యతిరేకత తగ్గుముఖం పట్టింది.

# తమిళనాడు
## మేచేరి
### ధర్మరాజ్ & మరియ సెల్వి
క్రిస్మస్ సందర్భంగా దేవుని వాక్యాన్ని పంచుకోవడానికి దేవుడు మిషనరీలను 20 కుటుంబాలను కలుసుకునేలా చేశాడు. దేవుడు కన్నయన్ మరియు జయలక్ష్మిలను వారి అనారోగ్యం నుండి స్వస్థపరిచాడు. రంజిత్ తీవ్రమైన కడుపునొప్పి నుండి స్వస్థత పొందాడు.

ఊపిరితిత్తుల సమస్య నుండి తంగమ్మకు వైద్యం కొరకు. శ్రీనివాసన్ మరియు ప్రియలకు సంతానం కలగాలని. మూర్తి, గోపి మరియు సెల్వరాజ్‌లకు మద్యవ్యసనం నుండి విముక్తి కల్పించడం కోసం. ఈ కొత్త సంవత్సరంలో మరిన్ని ప్రార్థన సమూహాలు ఏర్పడటానికి. చిన్‌రాజ్, దురైసామి, లక్ష్మి మరియు తంగమ్మ కుటుంబాలు క్రీస్తును అంగీకరించునట్లు.

# అనువాదం
## పాత్రీ అనువాదం
### జేన్ అమృత కిరుబాయి
కీర్తనలు మరియు ఎస్తేర్ పుస్తకాల సమీక్ష పూర్తయింది. నిర్గమకాండము మరియు సామెతల నుండి ఒక్కొక్కటి 10 అధ్యాయాలు అనువదించబడ్డాయి.

సండే స్కూల్ మరియు విబిఎస్ పాఠాల అనువాదం త్వరగా పాత్రీ భాషలో జరుగునట్లు. ప్రతి పాత్రీ విశ్వాసి క్రొత్త నిబంధనను చదివి ధ్యానించుటకు, దేవునికి విధేయత చూపుటకు. అనువాదంలో సహాయం చేసే వ్యక్తిని దేవుడు ఆశీర్వదించడానికి. ఆడియో బైబిల్ విడుదల కోసం, తద్వారా ఎక్కువ మంది దేవుని ప్రేమను తెలుసుకునేటట్లు. మిషనరీకి ఎడమ చేతి నొప్పి మరియు ఫైబ్రాయిడ్ కణితుల నుండి త్వరగా స్వస్థత పొందడం మరియు మిషనరీ రెండవ కుమార్తె నలతం ఉన్నత చదువుల కోసం.

**401**
**MISSIONARY ALBUM**



# కింగ్స్‌లే లివింగ్స్టన్ & డెల్ఫిన్ కుటుంబం

సహోదరుడు కింగ్స్ లే లివింగ్స్టన్ గారు 1987 మే 1వ తారీఖున కీ॥శే॥ శ్రీ రాజేంద్రన్-శ్రీమతి మేరీ భాక్యం దంపతులకు పెద్ద కుమారునిగా చెన్నైలో జన్మించారు. వీరికి ఇద్దరు సహోదరిలు కూడా ఉన్నారు. వీరి తల్లిదండ్రులు వీరిని ఎంతో మంచి ఆధ్యాత్మిక పునాదులతో పెంచి పెద్ద చేస్తూ, నశించిపోయే ఆత్మల పట్ల భారాన్నీ పెంపొందించారు. 13 ఏళ్ల వయసులోనే 8వ తరగతి చదువుతున్నప్పుడే కింగ్స్ లే కి తన చర్చి ద్వారా నిర్వహించబడిన ఒక కార్యక్రమం ద్వారా తన తోటి పిల్లలకు సువార్త అందించాలనే ప్రేరణ కలిగి, తనని తాను దేవుడికి సమర్పించుకున్నారు. 12వ తరగతి చదువుతున్నప్పుడు, ఆయన ఎన్ఎల్ఏజి చర్చ్ వారు నిర్వహించిన ఒక ప్రార్థనా కూడికలో జమ్మూ కాశ్మీర్ కు చెందిన ఒక మిషనరీ సాక్ష్యం ద్వారా నశించిపోయే ఆత్మలను రక్షించాలనే ప్రేరణను పొంది, తనను తాను సంపూర్ణ కాల పరిచారకునిగా దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. ఆ తర్వాత దేవుని నడిపింపు ప్రకారం బ్యాచిలర్ ఆఫ్ థియాలజీ (డిటిహెచ్) విద్యను అభ్యసించారు. అక్కడ యెషయా 61:1-2 వచనాల ద్వారా దేవుడు ఆయనతో మాట్లాడగా, దేవుని ఆజ్ఞకు విధేయత చూపుతూ ఆయన 2007వ సంవత్సరంలో ఎఫ్ఎంపిబి (ఫెయిత్ మిషనరీ అండ్ పాస్టోరల్ బోర్డు) లో చేరారు. ఒక సంవత్సర ఎన్ఐఎం శిక్షణానంతరం ఆయన్ను జార్ఖండ్ పరిచర్యకు పంపగా, ఆయన 2008 నుండి 2014 వరకు అక్కడ సంతాళ్ ప్రజా సమూహం మధ్య దైవ పరిచర్య చేశారు. ఆ తర్వాత ఆయన కోతల్పుకూర్ మిషన్ ఫీల్డ్, హిరణ్పూర్ ప్రాంతీయ కార్యాలయంలో కూడా దైవ పరిచర్య చేశారు.

సహోదరి డెల్ఫిన్ గారు 1990 మార్చి 19వ తారీఖున శ్రీ పెరియనాయగం-శ్రీమతి రోస్లిన్ మేరీ దంపతులకు తంజావూరు జిల్లాలో జన్మించారు. ఈమెకు ముగ్గురు చెల్లెళ్లు కూడా ఉన్నారు. ఎఫ్ఎంపిబి వారు 2012లో నిర్వహించిన 3 రోజుల ఉపవాస ప్రార్థనలో ఆమె తన జీవితాన్ని దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. కోత విస్తారమే గాని, పనివారు కొద్దిగా ఉన్నారు అనే మత్తయి 9:37 వచనం ద్వారా దేవుడు మాట్లాడి, ఆమె పిలుపును స్థిరపరిచారు. దానితో ఆమె 2014లో ఎఫ్ఎంపిబి నందు చేరి ఎన్ఐఎం నందు ఒక సంవత్సరం శిక్షణ తీసుకున్నారు. సహో. కింగ్స్ లే- డెల్ఫిన్ వివాహం 2017 జూన్ 1వ తారీఖున జరిగింది. దంపతులుగా వీరు 2015-2022ల మధ్య కాలంలో పశ్చిమ బెంగాల్లోని సంతాళుల మధ్య, మరి ముఖ్యంగా పతీరాం, మాలతీపూర్,తపన్ ఫీల్డ్‌లలో దైవ పరిచర్య చేశారు. ప్రస్తుతం వీరు బాలూర్ఘాట్, కుమార్గంజ్ మిషను ఫీల్డ్‌లలో పరిచర్య చేస్తున్నారు. దేవుడు వీరిని ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2016 జూన్ 22న జన్మించిన కెవిన్ రాయ్ ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్నాడు. 2018 మార్చి 19 జన్మించిన కేషిక ఇప్పుడు 2వ తరగతి చదువుతోంది. వీరిద్దరూ దోప్నూరు లో ఉన్న సంతోష విద్యాలయలో చదువుకుంటున్నారు.

ఈ కుటుంబాన్ని మన ప్రార్థనలలో ఎత్తి పట్టుకుందాం.




**Published by:** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org **Printed by:** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***